RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తులసి గోల్డ్ లోన్
ఫ్రాంచైజీ ఇవ్వబడును.
మీ సొంత బిజినెస్ కు అద్భుత అవకాశం
9247758597, 9666688146

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:114 FRIDAY ,OCTOBER 3,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :114 శనివారం, అక్టోబర్ 3, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మహాత్మా గాంధీకి

### ప్రధాని మోదీ, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి నివాళి



**శాంతి, అహింస మరింత అవసరం**

తెలంగాణ పత్రిక ప్రతినిధి : రాజ్‌ఘాట్‌లో బాపూజీకి అంజలి ఘటించిన ప్రధాని మోదీ- నివాళులర్పించిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, స్పీకర్ ఓం బిర్లా- విజయ్‌ఘాట్‌లో శాస్త్రికి నివాళులర్పించిన ప్రధాని, మిగతా2లో

## ప్రజా పాలనకు గాంధీజీ ఆశయాలే కీలకం'

### మహాత్ముడికి గవర్నర్, సీఎం నివాళులు



గాంధీ మహాత్ముడి జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని బాపూఘాట్‌లో ఆయన సమాధికి గవర్నర్, సీఎం నివాళులు అర్పించారు. గాంధీ చేసిన సేవలను స్మరించుకున్నారు.

## అయోధ్య రామాలయ ఉద్యోగులందరికీ వందశాతం పోలీస్ వెరిఫికేషన్

తెలంగాణ పత్రిక ప్రతినిధి:ఆలయ భద్రతకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్న ట్రస్ట్- ఉద్యోగులందరి వివరాలపై 100శాతం పోలీస్ వెరిఫికేషన్ జరగాలని నిర్ణయం అయోధ్య రామాలయ విరాళాల చోరీ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ నేపథ్యంలో ఆలయ సిబ్బందికి 2లో



### ఆ టైమ్‌లో హనుమాన్ చాలీసా చదివాను

# ఆయనే కాపాడాడు'



తెలంగాణ పత్రిక ప్రతినిధి : ఫ్లైదుబాయ్ కెప్టెన్ స్మిత్ మచ్చుర్‌తో వీడియోకాల్‌లో మాట్లాడిన ప్రధాని- ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్న మోదీ- విమాన ప్రమాద ఘటన గురించి వివరిస్తూ భావోద్వేగానికి గురైన స్మిత్‌ఫ్లైదుబాయ్ విమాన ఘటనలో ప్రాణాలకు తెగించి పోరాడిన భారత పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చుర్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం ఫోన్‌లో మాట్లాడారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. కోపైలట్ తనపై కత్తితో దాడి చేసినప్పుడు ఆయన చూపిన ధైర్యసాహసాల గురించి ప్రధాని మోదీకి వివరించి నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ప్రమాద సమయంలో కెప్టెన్ స్మిత్ మచ్చుర్ చూపిన ధైర్యం, సమయస్ఫూర్తి, సంయమనాన్ని మోదీ ప్రశంసించారు. ప్రాణాలను పణంగా పెట్టి ఇతరులను కాపాడేందుకు భారతీయులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని పేర్కొన్నారుకీలక సమయంలో మీరు(స్మిత్) తీసుకున్న నిర్ణయం ఎన్నో ప్రాణాలను కాపాడింది. అంతే కాదు, ఈ ఘటనతో భారతీయులంటే ప్రాణాలు తీసేవాళ్లు కాదు, ప్రాణాలు కాపాడేవాళ్లు అని దేశమంతా గర్వంగా చెప్పుకోవచ్చు. ముఖ్యంగా 140 కోట్ల మంది భారత ప్రజల గౌరవాన్ని పెంచారు. అందుకు నేను ఎంతో గర్విస్తున్నా. కో పైలట్ జరిపిన దాడిలో నెత్తురోడుతున్నా మిగతా2లో



## డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా సెంట్రల్ కిచెన్ల ప్రారంభం

**కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుకు సంస్థల సాయం**

**క్యాలరీలను లెక్కించడానికి యాప్ వినియోగించాలి**



తెలంగాణ పత్రిక ప్రతినిధి : ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ కోసం హరేకృష్ణ ఫౌండేషన్‌తో జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ సీఎం సమక్షంలో ఒప్పందం చేసుకున్నాయి. దీనిలో భారంగా రూ. 9 కోట్ల విరాళాన్ని అందజేశాయి రాష్ట్రవ్యాప్త ంగా ప్రభుత్వ పాఠశాలల్లో మిగతా2లో

## సిరిసిల్ల ముగిసింది... ఇక సిద్దిపేట వంతు!



**త్వరలోనే రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ**

సిద్దిపేట, ప్రత్యేక ప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి త్వరలో సిద్దిపేటలో పర్యటించి, భారీ బహిరంగ సభలో పాల్గొనే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నెల 5, 6 లేదా 7 తేదీల్లో ఏదో ఒక రోజున సీఎం పర్యటన ఖరారయ్యే అవకాశం ఉందంటూ విశ్వసనీయ కాంగ్రెస్ వర్గాల నుండి సమాచారం అందుతోంది..! దీనికి సంబంధించి అధికారిక మిగతా2లో

## సీఈసీని తొలగించాలంటూ జంతర్ మంతర్ నిరసనలు

### ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ అరెస్టు

తెలంగాణ పత్రిక ప్రతినిధి :దిల్లీలోని జంతర్ మంతర్ ఆప్, యూత్ కాంగ్రెస్ నేతృత్వంలో నిరసనలు- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్- ఆప్, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలతో సహా 150 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆప్, యూత్ కాంగ్రెస్, పలు స్టూడెంట్ యూనియన్‌లు శుక్రవారం జంతర్ మంతర్ వద్ద నిరసనలు చేపట్టాయి. మిగతా2లో





## మండే ఎండల వేళ IMD గుడ్‌న్యూస్

**తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ వర్షాలు- ఎప్పటివరకంటే?**

తెలంగాణ పత్రిక ప్రతినిధి :కేరళలో అక్టోబర్ 2 నుంచి 7 వరకు విస్తారంగా వర్షాలు- అక్టోబర్ 4- 6 మధ్య భారీ వర్షాలకు అవకాశం- తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటకలోనూ వానలు- ఏపీ, రాయలసీమలో బలమైన ఈదురుగాలుల హెచ్చరిక వర్షాకాలంలో కూడా సమ్మర్‌లా ఎండలు మండుతుండగా, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తీపి కబురు అందించింది! నైరుతి రుతుపవనాల ఉపసంహరణ ఉత్తర భారతంలో 2లో

### ఆయుధాల చోరీ కేసులో

# సంచలన మలుపులు

**ఆయుధ వ్యాపారితో మల్లేశ్‌కు సంబంధాలు**

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్ : మద్రాస్ రెజిమెంట్ ఆయుధాల చోరీ కేసు వ్యవహారం కోల్‌కతాకు చేరింది. అక్కడ ఆయుధాల వ్యాపారి అవల్‌దెయ్‌తో మల్లేశ్‌కున్న సంబంధాలు వెలుకుచూశాయి. చోరీ చేసిన గన్స్‌ను అవల్‌దెయ్‌కు అమ్మేందుకు మల్లేశ్ ప్రయత్నించాడు. మద్రాస్ రెజిమెంట్ ఆర్మీ ఆయుధాల చోరీ



కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 10 రోజుల కస్టడీలో మల్లేశ్ నుంచి పోలీసులు కీలక వివరాలు వెల్లడించారు. తాను ఆర్మీలో చేరినప్పటి నుంచి ఆయుధాలు, మందుగుండు సామాగ్రిపై శిక్షణ పొందిన మల్లేశ్ పనిచేసిన చోటా ఆయుధాగారాల బాధ్యతలు నిర్వహించినట్లు పోలీసులు గుర్తించారు. ఆర్థిక ఇబ్బందులు, సర్వీస్‌కు సంబంధించిన అసంతృప్తితోనే చోరీకి పథకం వేసినట్లు విచారణలో వెల్లడైనట్లు సమాచారం.సహచరుల సహకారంతో రెక్కీ, సీసీ కెమెరాల నిర్వీర్యం, జవాన్లను డైవర్ట్ చేయడం ఆపై ఆయుధాలను తరలించడం వరకు పక్కా స్కెచ్ వేసినట్లు పోలీసులు చెబుతున్నారు. ఇక చోరీ చేసిన ఆయుధాలను కోల్‌కతాకు చెందిన బీర్బల్ షా ద్వారా ఆయుధ డీలర్ అవల్‌దెయ్ అలియాస్ ఓబీకి విక్రయించేందుకు ప్రయత్నించినట్లు తేలింది. ఈ అక్రమ 12లో



## రాష్ట్రంలో ఆటో ఛార్జీలు పెంపు

### కిలోమీటర్‌కు రూ.14, కనీస ఛార్జీ రూ.30

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్ :తెలంగాణలో ఆటో ఛార్జీలు పెంచుతూ రవాణాశాఖ ఉత్తర్వులు జారీచేసింది. 1.6 కి.మీ. వరకు ఆటో కనీస ఛార్జ్ రూ.30 గా ఉండనుంది.తెలంగాణలో ఆటో ఛార్జీలు పెంచుతూ రవాణాశాఖ ఉత్తర్వులు జారీచేసింది. 1.6 కి.మీ. వరకు ఆటో కనీస ఛార్జ్ రూ.30 గా ఉండనుంది. కనీస ఛార్జ్ తర్వాత ప్రతి కిలోమీటర్‌కు రూ.14 వసూలు చేయనున్నారు. ప్రతి నిమిషానికి ఆటో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



# డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా సెంట్రల్ కిచెన్ల ప్రారంభం

తెలంగాణ పత్రిక ప్రతినిధి ః:ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ కోసం హరేకృష్ణ ఫౌండేషన్‌తో జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ సీఎం సమక్షంలో ఒప్పందం చేసుకున్నాయి. దీనిలో భారంగా రూ. 9 కోట్ల విరాళాన్ని అందజేశాయి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మిస్తున్న సెంట్రలైజ్డ్ కిచెన్లను డిసెంబరు 9న ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. నవంబర్ 30 నాటికి కిచెన్ల నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ కోసం హరేకృష్ణ ఫౌండేషన్‌తో జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థలు సీఎం సమక్షంలో ఒప్పందం చేసుకున్నాయి.

**కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుకు సంస్థల సాయం**

నాగర్‌కర్నూల్, వికారాబాద్‌లో కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుకు ఈ సంస్థలు సహకారం అందించనున్నాయి. జున్నా సోలార్ సిస్టమ్స్ సంస్థ నాగర్‌కర్నూల్‌లో కిచెన్ కోసం రూ.5.17 కోట్ల చెక్కు ఇచ్చింది. వికారాబాద్‌లో సెంట్రలైజ్డ్ కిచెన్ కోసం చైన్ ల్యాబ్స్ రూ.4 కోట్ల చెక్కును అందించింది. జున్నార్ సోలార్ సిస్టమ్స్ సీఎండీ శేఖర్‌రెడ్డి, సీఈవో అనిల్‌బాబు, చైన్? ల్యాబ్స్ ప్రతినిధి సమంత డే, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్‌కుమార్‌ను సీఎం రేవంత్‌రెడ్డి అభినందించారు.

**క్యాలరీలను లెక్కించడానికి యాప్ వినియోగించాలి**

సెంట్రలైజ్డ్ కిచెన్లన్నింటినీ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి తెలిపారు. ఆహార నాణ్యత విషయంలో జాగ్రత్తలు పాటించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల క్యాలరీలను లెక్కించడానికి యాప్‌లను ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. ప్రాంతాల వారీగా అక్కడి అలవాట్లకు అనుగుణంగా బ్రేక్‌ఫాస్ట్ తయారు చేయాలన్నారు. బ్రేక్‌ఫాస్ట్ వల్ల విద్యార్థులు సమయానికి పాఠశాలకు చేరుకుంటారని సీఎం తెలిపారు. విద్యార్థులు కిచెన్లను సందర్శించేలా చర్యలు తీసుకోవాలని, ఇది శాశ్వతంగా కొనసాగే కార్యక్రమం అయినందువల్ల అధికారులు అత్యంత జాగ్రత్త వహించాలని సీఎం రేవంత్?రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల ట్రాక్ రికార్డును నమోదు చేయాలని సీఎం రేవంత్? అధికారులకు సూచించారు. విద్యార్థుల శారీరక పెరుగుదల, విద్యా పురోగతి వంటి అంశాలను ఎప్పటికప్పుడు రికార్డు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, హరే కృష్ణ ప్రతినిధి సత్య గౌర చంద్ర దాస్ స్వామి తదితరులు పాల్గొన్నారు. గంటకు 5,400 ఇడ్లీలు, 3వేల పూరీలు తయారు చేసే కిచెన్

# మహాత్మా గాంధీకి ప్రధాని మోదీ, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి నివాళి

రాజ్‌ఘాట్‌లో బాపూజీకి అంజలి ఘటించిన ప్రధాని మోదీ– నివాళులర్పించిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, స్పీకర్ ఓం బిర్లా– విజయ్‌ఘాట్‌లో శాస్త్రికి నివాళులర్పించిన ప్రధాని, ప్రముఖులుజాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా కార్యక్రమాలు జరిగాయి. ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధాని నరేంద్ర మోదీ సహా పలువురు ప్రముఖులు గాంధీ, శాస్త్రికి నివాళులర్పించారు. ఉదయం రాజ్‌ఘాట్‌కు చేరుకున్న వారు గాంధీజీ స్మారకం వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం విజయ్‌ఘాట్‌ను సందర్శించి లాల్‌బహదూర్ శాస్త్రికి నివాళులర్పించారు. రాజ్‌ఘాట్‌లో నిర్వహించిన సర్వధర్మ ప్రార్థనలోనూ ప్రముఖులు పాల్గొన్నారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరణ్‌జిత్ సింగ్ సంధు, కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్ తదితరులు మహాత్మా గాంధీకి పుష్పాంజలి ఘటించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

**శాంతి, అహింస మరింత అవసరం**

గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము 'ఎక్స్' వేదికగా సందేశాన్ని పంచుకున్నారు. మహాత్మా గాంధీ జీవితం, ఆదర్శాలకు ప్రపంచవ్యాప్తంగా ఎంతో గౌరవం ఉందన్నారు. ప్రస్తుతం ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో యుద్ధాలు, సంఘర్షణలు కొనసాగుతున్న నేపథ్యంలో గాంధీ శాంతి, అహింస సందేశానికి మరింత ప్రాధాన్యం ఏర్పడిందని పేర్కొన్నారు. దేశ ప్రజల తరఫున గాంధీకి గౌరవపూర్వక నివాళులు అర్పిస్తున్నట్లు రాష్ట్రపతి తెలిపారు. సహానుభూతి, సమ్మిళిత విధానాలకు ప్రాధాన్యతనిస్తూ 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యం దిశగా దేశం ముందుకు సాగుతోందన్నారు. ఈ లక్ష్యం అందరి సంక్షేమాన్ని కోరుకునే గాంధీ 'సర్వోదయ' స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని చెప్పారు. నైతిక ప్రవర్తన, క్రియాశీల భాగస్వామ్యంతో శక్తివంతమైన, అభివృద్ధి చెందిన, ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణానికి నిబద్ధతను పునరుద్ఘాటించాలని పిలుపునిచ్చారు.

# ప్రజా పాలనకు గాంధీజీ ఆశయాలే కీలకం' మహాత్ముడికి గవర్నర్, సీఎం నివాళులు

గాంధీ మహాత్ముడి జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని బాపూఘాట్‌లో ఆయన సమాధికి గవర్నర్, సీఎం నివాళులు అర్పించారు. గాంధీ చేసిన సేవలను స్మరించుకున్నారు. గాంధీ మహాత్ముడి జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ లంగర్‌హౌస్‌లోని బాపూఘాట్ వద్ద ఆయన సమాధికి గవర్నర్? శివప్రతాప్? శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి నివాళులు అర్పించారు. గాంధీ చేసిన సేవలను స్మరించుకున్నారు. వారితో పాటు పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు కూడా బాపూజీకి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీఎం అహింసనే ఆయుధంగా మలచి స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన మహాత్మా గాంధీ మానవాళికి సత్యం, శాంతి, మానవత్వం నేర్పిన మహనీయుడని కొనియాడారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన గాంధీజీ చిత్ర ప్రదర్శనను గవర్నర్, సీఎం రేవంత్ రెడ్డి తిలకించారు. అనంతరం డిజిటల్ మ్యూజియాన్ని గవర్నర్‌తో కలిసి ప్రారంభించారు. ఆ తర్వాత సర్వమత ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. సత్యం, అహింస మార్గంలో శాంతి సత్యం, అహింస, స్వావలంభన, గ్రామ స్వరాజ్యం, సామాజిక సమానత్వం గాంధీ ఆశయాలకు పునాదులని రేవంత్? రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో ప్రజా పాలనకు ఆయన ఆశయాలే కీలకమని వివరించారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గంలో శాంతి, సామాజిక న్యాయం, సమానత్వం, అభివృద్ధి దిశగా తెలంగాణను ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ఆచరించడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని సీఎం ట్వీట్ చేశారు.

# అయోధ్య రామాలయ ఉద్యోగులందరికీ వందశాతం పోలీస్ వెరిఫికేషన్

ఆలయ భద్రతకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్న ట్రస్ట్?– ఉద్యోగులందరి వివరాలపై 100శాతం పోలీస్ వెరిఫికేషన్ జరగాలని నిర్ణయం అయోధ్య రామాలయ విరాళాల చోరీ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ నేపథ్యంలో ఆలయ సిబ్బందికి సంబంధించి 'శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్' కీలక నిర్ణయం తీసుకుంది. ఆలయంలో పనిచేస్తున్న ఉద్యోగులందరి వివరాలను నూటికి నూరు శాతం ధ్రువీకరించాలని నిర్ణయించింది. ధ్రువీకరణలో భాగంగా పోలీస్? వెరిఫికేషన్, ప్రవర్తనా నియమావళి, కుటుంబానికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సిబ్బంది సమర్పించాల్సి ఉంటుంది. ఆలయ భద్రతా ఏర్పాట్లను మరింత కట్టుదిట్టం చేయడంలో భాగంగా ఈ చర్య తీసుకుంటున్నట్లు ట్రస్ట్ వర్గాలు పేర్కొన్నాయి. రామాలయంలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించే పనిలో ట్రస్ట్ వర్గాలు నిమగ్నమయ్యాయి. ఇందులో ఉద్యోగితో పాటు వారి కుటుంబ సభ్యులు, బంధువుల పూర్తి వివరాలను తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుంది. అంతేకాకుండా, స్థానిక పోలీస్ శాఖ జారీ చేసే క్యారెక్టర్ సర్టిఫికేట్‌ను ప్రతి ఒక్కరూ సమర్పించడం అనివార్యం. ఆలయ పవిత్రతను, భద్రతను కాపాడటానికి ఈ స్థాయిలో పరిశీలన అవసరమని ట్రస్ట్ భావిస్తోంది.

**అడ్మినిస్ట్రేషన్ విభాగంలో భారీ ప్రక్షాళన**

అయోధ్య ఆలయ నూతన ముఖ్య కార్యనిర్వాహక అధికారి (సీఈఓ)గా రిటైర్డ్ ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా నియమితులైన తర్వాత అడ్మినిస్ట్రేషన్ విభాగంలో భారీ ప్రక్షాళన చేపట్టారు. అందులో భాగంగా గతంలో కీలక బాధ్యతలు నిర్వర్తించిన జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్ తో పాటు ట్రస్ట్ సభ్యులు అనిల్ మిశ్రా, గోపాల్ రావులను ఆ బాధ్యతల నుంచి తప్పించారు. అయితే, ట్రస్ట్ తీసుకునే ఏ నిర్ణయమైన ఆలయంతో సంబంధం ఉన్న వారందరికీ ఆమోదయోగ్యంగానే ఉంటాయని ట్రస్ట్ సభ్యుడు దినేంద్ర దాస్ గురువారం తెలిపారు. భక్తుల సౌకర్యాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఆలయంలో పూజా కార్యక్రమాలు, విరాళాల సేకరణ, భక్తుల దర్శనాలు ఎప్పటిలాగే సాఫీగా సాగుతున్నాయని తెలిపారు.

**సిట్ దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన విషయాలు**

కాగా, ఈ ఏడాది జూన్ నెలలో రామాలయంలో కానుకల చోరీ ఘటన వెలుగులోకి వచ్చింది. అయితే, రామాలయ విరాళాల చోరీకి సంబంధించి సిట్ జరిపిన దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఒకట్రెండు సార్లు కాదు, ఏకంగా 105 సార్లు విరాళాల చోరీ జరిగినట్లు సిట్ గుర్తించింది. అందుకు సంబంధించిన చోరీ దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డయినట్లు సుప్రీంకోర్టుకు తెలిపింది. అలాగే చోరీకి పాల్పడిన నిందితులను గుర్తించినట్లు పేర్కొంది. ఏప్రిల్ 27 నుంచి జూన్ 5 వరకు విరాళాల లెక్కింపు చేపట్టిన వ్యక్తుల్లో కొందరు డబ్బులు అపహరించినట్లు సీసీటీవీ దృశ్యాల్లో తేలిందని సిట్? గుర్తించింది. విరాళాలు లెక్కించే సమయంలో కొంతమంది సిబ్బంది కరెన్సీ నోట్ల కట్టలను, చిల్లరను తమ దుస్తులు, జేబులు, బూట్లలో దాచిపెట్టినట్లు సీసీటీవీ రికార్డుల్లో కనిపించిందని పేర్కొంది. అంతకుముందు, ఈ కేసు విషయంపై సుప్రీంకోర్టులో జరిగిన విచారణలో సిట్ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తమ వాదనలు వినిపించారు. దర్యాప్తులో గుర్తించిన వివరాలను న్యాయస్థానానికి వివరించారు. త్వరలోనే పూర్తిస్థాయి దర్యాప్తు నిర్వహించి ఛార్జ్‌షీట్ దాఖలు చేస్తామని పేర్కొన్నారు. అయితే, విరాళాల చోరీ కేసులు ఇప్పటివరకు ఎంతమందిని అరెస్టు చేశారని న్యాయస్థానం ప్రశ్నించింది. ఆధారాల సేకరణ ఎంత వరకు వచ్చిందని తుషార్ మెహతాను అడిగింది. దాంతో అప్పటి వరకు సేకరించిన సీసీటీవీ ఫుటేజీలు, ఇతర ఆధారాలను కోర్టుకు సిట్ సమర్పించింది. దర్యాప్తు వివరాలకు సంబంధించిన కాపీలను తమకు కూడా ఇవ్వాలని పిటిషనర్లు కోరగా, న్యాయస్థానం తిరస్కరించింది. కాగా, ఈ కేసులో ఇప్పటికే ఎనిమిది మందిని అరెస్ట్ చేశారు. ప్రస్తుతం వారంతా జైలులో ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి ఏకంగా 70,000 పేజీల భారీ ఛార్జ్‌షీట్‌ను పోలీసులు ఇటీవల కోర్టు ముందు సమర్పించారు.

# ఆ టైమ్‌లో హనుమాన్ చాలీసా చదివాను ఆయనే కాపాడాడు' మోదీతో పైలట్ మచ్చర్

అందుకు నేను ఎంతో గర్విస్తున్నా. కో పైలట్ జరిపిన దాడిలో నెత్తురోడుతున్నా సరే తోటి ప్రయాణికులు ప్రాణాలను రక్షించేందుకు మీరు ఎంతో సాహసం చేశారు. అహింస అంటే ఏంటో ప్రపంచానికి తెలియజేశారు. మీ బాగోగులు చూసుకున్నందుకు సౌదీ, యూఏఈ ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నా. మీకు అవసరమైనప్పుడు కేవలం ఒక ఫోన్ కాల్ దూరంలోనే ఉంటా. మీరు త్వరగా కోలుకోవాలని దేశమంతా ప్రార్థిస్తోంది"–నరేంద్ర మోదీ, ప్రధాన మంత్ర– మీరే నాకు ఆదర్శం: కెప్టెన్ స్మిత్ మరోవైపు, విమాన ప్రమాద ఘటన గురించి ప్రధాని మోదీకి వివరిస్తూ కెప్టెన్ స్మిత్ భావోద్వేగానికి లోనయ్యారు. "నేను గత 11 ఏళ్లుగా కెప్టెన్‌గా పనిచేస్తున్నా విమానంలో ఏం జరుగుతుందో కళ్లు మూసుకుని కూడా తెలుసుకోగలను. అయితే, ప్రమాద సమయంలో తీవ్ర గాయాల కారణంగా విమానంలో నేను కింద పడిపోయినప్పుడు, విమానం వేగంగా కిందికి పడిపోతోందని గ్రహించాను. అవే చివరి క్షణాలు అని నాకు గ్రహించా. ఏదైనా చేయకపోతే ముప్పు తప్పదని నాకు అర్థమై ంది. అప్పటికే తీవ్రంగా గాయపడినా లేచి ఏదో ఒకటి చేయాలని నాకు నేను ధైర్యం చెప్పుకున్నా. సాధారణంగా నేను ఎప్పుడైనా ఇబ్బందుల్లో ఉంటే హనుమాన్ చాలీసా పఠిస్తాను. ఆ సమయంలో కూడా అదే చేశా. ఆ దేవుడే నన్ను కాపాడాడని నేను నమ్ముతున్నా. వెంటనే తేరుకుని కాక్?పిట్? తలుపు తెరిచాను. మిగతా వారు లోపలికి వచ్చి ఈ ప్రమాదాన్ని తప్పించడంలో ఎంతో సాయపడ్డారు. ఆ తర్వాత అంతా సర్దుకుంది. ఆ తర్వాత అక్కడి వైద్యులు నాకు చికిత్స అందించారు. మీరు(ప్రధాని) నన్ను ప్రోత్సహిస్తున్న తీరుపట్ల నాకు ఎంతో గర్వంగా ఉంది. మీరే నాకు ఆదర్శం. మీతో మాట్లాడే అవకాశం లభిస్తుందని నేను ఎప్పుడూ అనుకోలేదు. ఇది నాకెంతో ప్రత్యేకమైన క్షణం" అని కెప్టెన్ స్మిత్? మచ్చర్ పేర్కొన్నారు.

## సిరిసిల్ల ముగిసింది... ఇక సిద్దిపేట వంతు!

దీనికి సంబంధించి అధికారిక షెడ్యూల్ ఒకటి రెండు రోజుల్లో వెలువడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో సీఎం పర్యటనను విజయవంతం చేసేందుకు ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సన్నాహాలు చేసే పనిలో ఉన్నారు. సభ ఏర్పాట్లు, జనసమీకరణపై స్థానిక నేతలు దృష్టి సారించనున్నట్లు కాంగ్రెస్ శ్రేణుల్లో జోరుగా చర్చ జరుగుతోం ది? పర్యటనకు సంబంధించిన కచ్చితమైన తేదీ అధికారికంగా ఖరారైతే పూర్తి వివరాలు వెల్లడికానున్నాయి.

# సీఈసీని తొలగించాలంటూ జంతర్ మంతర్ నిరసనలు

'సేవ్ డెమొక్రసీ' పేరుతో చేపట్టిన ఈ ఆందోళనలకు ఢిల్లీ పోలీసులు అనుమతి నిరాకరించినప్పటికీ, యూత్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) వెనక్కు తగ్గలేదు. దీనితో జంతర్ మంతర్ వద్దకు చేరుకున్న ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్‌ను, సుమారు 150 మంది ఆప్, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీనితో అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు, ఆందోళనకారుల మధ్య తోపులాట జరిగింది. వారిని అడ్డుకునేందుకు పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు.ఎందుకు ఇదంతా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ద్వారా అక్రమంగా ఓటర్లను పెద్ద ఎత్తున తొలగించారంటూ సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆయన సీఈసీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జంతర్ మంతర్ వద్ద యూత్ కాంగ్రెస్, ఆప్ కార్యకర్తలు నిరసనలు చేపట్టారు. దీనితో అనుమతి లేకుండా నిరసనలు చేస్తున్నారంటూ ఢిల్లీ ఆప్ అధ్యక్షుడు సౌరభ్ భరద్వాజ్, ఎమ్మెల్యే సంజీవ్ ఝాలను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు జంతర్ మంతర్ వద్దకు వెళ్లకుండా ఆప్ నేత, రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్‌ను నార్త్ అవెన్యూ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. తాము శాంతియుతంగా నిరసన తెలుపుతున్నప్పటికీ, తనను, ఝాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని ఆప్ నేత భరద్వాజ్ ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. తమను అరెస్టు చేసినప్పటికీ, ఆందోళనలు కొనసాగించేందుకు, జంతర్ మంతర్ వద్దకు చేరుకోవాలని ఆప్ పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులను ఆయన కోరారు. తమ నిరసనలకు అనుమతి లేదని పోలీసులు చెప్పారని, అయితే ప్రజాస్వామ్యంలో తన నిరసనలు చేయడానికి అనుమతి అవసరమా అని ఆయన ప్రశ్నించారు. "సుమారు వారం రోజుల క్రితమే తాము జంతర్ మంతర్ వద్ద నిరసనలకు అనుమతి కోరుతూ పోలీసులకు లేఖ ఇచ్చాం. అయినప్పటికీ వారు అనుమతి ఇవ్వలేదు. అందుకే మా ఆందోళనలను వ్యక్తం చేయడానికి, మా ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకుంటున్నాం" అని సౌరభ్ భరద్వాజ్ పేర్కొన్నారు. జంతర్ మంతర్? సమీపంలోని పలు మెట్రో స్టేషన్లను మూసివేశారని, అందువల్ల ప్రజలు సమీపంలో తెరచి ఉన్న మెట్రో స్టేషన్లలో ప్రయాణించాలని, వీలైతే నిరసన ప్రదేశానికి నడిచి వెళ్లాలని ఆయన కోరారు

## రాష్ట్రంలో ఆటో ఛార్జీలు పెంపు

తెలంగాణలో ఆటో ఛార్జీలు పెంచుతూ రవాణాశాఖ ఉత్తర్వులు జారీచేసింది. 1.6 కి.మీ. వరకు ఆటో కనీస ఛార్జ్ రూ.30 గా ఉండనుంది. కనీస ఛార్జ్ తర్వాత ప్రతి కిలోమీటర్‌కు రూ.14 వసూలు చేయనున్నారు. ప్రతి నిమిషానికి ఆటో డిటెన్షన్ ఛార్జీలు 75 పైసలుగా నిర్ణయించారు. రాత్రి 11 నుంచి తెల్లవారుజామున 5 వరకు ఒకటిన్నర శాతం అదనపు ఛార్జీలు వసూలు చేసేందుకు అనుమతి ఇచ్చారు. మూడు నెలల్లోపు డిజిటల్ మీటర్లు ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది

# మండే ఎండల వేళ IMD గుడ్‌న్యూస్

కేరళలో అక్టోబర్ 2 నుంచి 7 వరకు విస్తారంగా వర్షాలు– అక్టోబర్ 4– 6 మధ్య భారీ వర్షాలకు అవకాశం– తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటకలోనూ వానలు– ఏపీ, రాయలసీమలో బలమైన ఈదురుగాలుల హెచ్చరిక వర్షాకాలంలో కూడా సమ్మర్?లా ఎండలు మండుతుండగా, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తీపి కబురు అందించింది! నైరుతి రుతుపవనాల ఉపసంహరణ ఉత్తర భారతంలో కొనసాగుతున్నా, దక్షిణాది రాష్ట్రాల్లో మాత్రం వర్షాలు కురిసే పరిస్థితులు కనిపిస్తున్నాయని తెలిపింది. కేరళ నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక వరకు పలు ప్రాంతాల్లో అక్టోబర్ 7 వరకు వానలు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ముఖ్యంగా కేరళ, మాహే ప్రాంతాల్లో అక్టోబర్ 2 నుంచి 7 వరకు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని, అక్టోబర్ 4 నుంచి 6 మధ్య కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు పడొచ్చని అంచనా వేసింది.తెలుగు రాష్ట్రాల్లోనూ వర్షాలు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. కోస్తాంధ్ర, రాయలసీమలో అక్టోబర్ 2 నుంచి వర్షాలతో పాటు బలమైన గాలులు వీచే అవకాశం ఉంది. ఆ పరిస్థితి అక్టోబర్ 5 వరకు కొనసాగే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. తెలంగాణలోనూ అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశముందని చెప్పింది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలపై ఏర్పడుతున్న వాతావరణ పరిస్థితుల ప్రభావంతో రాబోయే రోజుల్లో వర్షాల విషయంలో మార్పులు కనిపించొచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. తమిళనాడులో గాలుల వేగం తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాల్లో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉంది. అక్టోబర్ 2న కేరళ, లక్షద్వీప్, తమిళనాడు ప్రాంతాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. తమిళనాడుతో పాటు కోస్తాంధ్ర, రాయలసీమలోనూ వాతావరణం మారే అవకాశం ఉంది. వర్షాలతో పాటు ఈదురుగాలులు వీచే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ పరిస్థితులను గమనించాలని అధికారులు సూచిస్తున్నారు. కర్ణాటకలోనూ వానలు కోస్తా కర్ణాటకలో అక్టోబర్ 2న విస్తారంగా వర్షాలు పడే అవకాశం ఉంది. దక్షిణ కర్ణాటకలో అక్టోబర్ 5న అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో బెంగళూరు సహా దక్షిణ కర్ణాటకలోని కొన్ని ప్రాంతాల్లో వాతావరణం మారొచ్చు. మహారాష్ట్రలోని కోంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర ప్రాంతాల్లోనూ అక్టోబర్ 7 వరకు అక్కడక్కడ వర్షాలు పడే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాల్లోనూ వర్షాలు దక్షిణాదితో పాటు ఈశాన్య రాష్ట్రాల్లోనూ వర్షాల పరిస్థితి కొనసాగనుంది. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలో అక్టోబర్ 2 నుంచి 7 వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. అక్టోబర్ 2న ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడొచ్చని ఐఎండీ తెలిపింది. అరుణాచల్ ప్రదేశ్‌లో కొన్ని చోట్ల భారీ వర్షం పడే అవకాశం ఉంది. ఒడిశా, బెంగాల్, సిక్కిం, అండమాన్ నికోబార్ దీవుల్లో అక్టోబర్ 2 నుంచి 7 వరకు వర్షాలు పడొచ్చు. బిహార్, జార్ఖండ్‌లో అక్టోబర్ 5 నుంచి 7 మధ్య అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఛత్తీస్‌గఢ్‌లోనూ అక్టోబర్ 2 నుంచి 7 వరకు వర్షాలు పడే అవకాశం ఉంది.

**ఉత్తరాదిలో రుతుపవనాల వెనక్కి ప్రయాణం**

అదే సమయంలో ఉత్తర భారతంలో నైరుతి రుతుపవనాల ఉపసంహరణ కొనసాగుతోంది. పంజాబ్, హరియాణా, రాజస్థాన్, ఉత్తర్?ప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్‌లోని మరిన్ని ప్రాంతాల నుంచి రుతుపవనాలు త్వరలో వెనక్కి వెళ్లే అవకాశం ఉంది. జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోనూ రుతుపవనాల ప్రభావం తగ్గుతోంది. అలా ఉత్తర భారతంలో వానలు తగ్గి వాతావరణం పొడిగా మారుతున్నా, దక్షిణ భారతంలో మాత్రం అక్టోబర్ మొదటి వారం వరకు వర్షాల ప్రభావం కొనసాగే పరిస్థితి కనిపిస్తోంది. ముఖ్యంగా కేరళ, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రాబోయే రోజుల్లో వాతావరణ మార్పులను గమనించాల్సి ఉంటుంది

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరణ చేయాలి

**-200 రోజులు పని కల్పించి రోజుకు 800 వేతనం ఇవ్వాలి**

**-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్లే కార్డ్స్ తో నిరసన**



పాలకుర్తి అక్టోబర్02(తెలంగాణ పత్రిక):

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధాతథంగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చిట్యాల సోమన్న డిమాండ్ చేశారు.శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ చౌరస్తాలో ప్లే కార్డ్స్ తో నిరసన వ్యక్తం చేశారులి ఈ సందర్భంగా సోమన్న పాల్గొని మాట్లాడుతూ ఒకవైపున నిత్యవసర ధరలు మండిపోతున్నాయని ఇలాంటి సమయంలో గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించడమే తక్షణ పరిష్కారమని. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కోసం 2 లక్షల కోట్ల ప్రత్యేక ప్యాకేజీని వెంటనే ప్రకటించి ఉపాధి పనులు చేపట్టాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టంలో 125 రోజులు పని దినాలు పెంచిన కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయింపులో భారీ కోత విధించిందని చెప్పారు, కేంద్రం ఇచ్చే 90% నిధుల వాట నుండి 60 శాతానికి కుదించిందని రాష్ట్ర ప్రభుత్వాల మీద 40% అధిక భారాన్ని మోపడం చూస్తే పేదలకు పని కల్పించే బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం తప్పుకోవడంలో భాగమేనని, పారదర్శకత పేరుతో రెండుసార్లు ఫోటోలు ఆన్లైన్లో అప్లోడ్ అయితేనే వేతనాలు ఇస్తామనడం ఆందోళన కలిగిస్తుందని, తక్షణం రెండుసార్లు ఫోటోల విధానాన్ని రద్దు చేయాలని వారన్నారు. పనిముట్లు ఇచ్చే పద్ధతిని నిలిపివేయడం పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించకపోవడం వార వారం వేతనాలు ఇవ్వకపోవడం సమ్మర్ అలవెన్స్ రద్దు చేయడం, దూర ప్రాంతాల పనికి లోకల్ ట్రావెలింగ్ అలవెన్స్ రద్దు చేయడం కూలీల పని డిమాండ్ అప్లికేషన్ తీసుకోకపోవడం వంటి చర్యలు పనిని రద్దు చేయడం దానిలోనే భాగమే అని విమర్శించారు, గ్రామీణ కూలీలు వ్యవసాయ పనులు కరువై ఉపాధి లేక వస్తువులతో అల్లాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారులి,లికరువు వర్షాభావం పకృతి వైపరీత్యాలతో ఇప్పటికే తీవ్రంగా దెబ్బతిన్న గ్రామీణ ప్రజలను ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. తక్షణం గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధాతథంగా అమలు చేసి ఉపాధి కూలీలకు 200 రోజులు పని కల్పించి రోజువారి కూలీ 800 రూపాయలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు కాకర్ల పద్మ, మండల అధ్యక్షులు కాకర్ల బాబు, కే ఎల్లమ్మ, కోంరమ్మ, సోమనరసమ్మ, కే ప్రవీణ్, సోమలక్ష్మి, జి లక్ష్మి, పి వెంకటమ్మ, మైసమ్మ, సోమక్క, బాలమ్మ, చంద్రమ్మ, బుచ్చమ్మ, కే ఎల్లమ్మ, ఈ లచ్చమ్మ, కే లచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుక

**-పాలకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ లావుద్య మంజుల**

**-పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ**

**-పాలకుర్తి మండల పార్టీ అధ్యక్షులు పోగు శ్రీనివాస్**

పాలకుర్తి అక్టోబర్02 (తెలంగాణ పత్రిక):

సూర్యుడు అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని అహింసే ఆయుధంగా గడగడలాడించిన మహాత్ముడు మహాత్మా గాంధీ అని పాలకుర్తి మార్కెట్ చైర్ పర్సన్ లావుడియా మంజుల, పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు పోగు శ్రీనివాస్ అన్నారు. గాంధీ జయంతి



సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాపాక సత్యనారాయణ మాట్లాడుతూ దేశానికి అహింసా మార్గంలో స్వాతంత్రం తీసుకు వచ్చిన ఘనత మహాత్మా గాంధీకి దక్కుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకొని శాంతియుత మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. మహాత్మా గాంధీ ఆశయాలు, సత్యం, అహింసా సిద్ధాంతాలు నేటి సమాజానికి కూడా స్ఫూర్తిదాయకమని అన్నారు. గాంధీజీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుస్తూ సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, పార్టీ మండల ఉపాధ్యక్షులు మారం శ్రీనివాస్, సేవాదళ్ రాష్ట్ర నాయకుడు గుగ్గిళ్ళ ఆదినారాయణ, సలేంద్ర సంపత్, ఓబీసీ జిల్లా ప్రధానకార్యదర్శి నారగొని ఎల్లయ్య, బిసి, ఎస్ టీ సెల్ మండల అధ్యక్షులు బైకాని ఐలేష్, లావుద్య భాస్కర్ నీరటి చంద్రయ్య, రవి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ప్రణాళిక పై అవగాహన కార్యక్రమం

నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 02 (తెలంగాణ పత్రిక)



శుక్రవారం నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండలం కాల్వ గ్రామపంచాయతీ లో సర్పంచ్ రోజా అధ్యక్షతన గ్రామపంచాయతీ ప్రణాళిక పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఏఈఓ జైపాల్ హాజరు అయ్యారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామపంచాయతీ సెక్రెటరీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ గతంలో పై స్థాయి అధికారులు ప్రణాళికలు వేసి నిధులు ఇస్తే వాటితో మనం పనులు చేసుకునే వాళ్ళం కానీ వికసిత్ గ్రామ్ పంచాయతీ ప్రణాళిక (విజిపిపి)ద్వారా మనగ్రామానికి ఏం కావాలో నిర్ణయించుకునే పూర్తి హక్కు మనకే ఇవ్వబడింది మన గ్రామ వాస్తవ అవసరాలు ఏమిటీ మన దగ్గర ఉన్నా వనరులు ఏమిటీ అని మనమే గుర్తించి ఒక పక్క ప్రణాళికను తయారు చేసుకోవడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలియచేసారు. ప్రజల భాగస్వామ్యంతో, సోషల్ మ్యాప్ మరియు రిసోర్స్ మ్యాప్‌ల ద్వారా గ్రామంలో ఉన్న వనరులు, లోటుపాట్లను గుర్తించి సుమారు 375 రకాల పనులను ఈ ప్రణాళికలో చేర్చుకునే అవకాశం మనకు ఉంది. ఈ అవగాహన సదస్సు ద్వారా మనం ముఖ్యంగా కొన్ని కీలక రంగాలపై దృష్టి పెట్టాలి మౌలిక వసతులు మన గ్రామ పంచాయతీ భవనం, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలకు అదనపు గదులు, కాంపౌండ్ వాల్స్, కిచెన్ షెడ్ల నిర్మాణం మరియు మరమ్మతులు. నీటి భద్రత పర్యావరణం గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూసుకోవడం, ఇంకుడు గుంతల నిర్మాణం, మురుగునీటి కాలువలు మరియు వాతావరణ మార్పులను తట్టుకునే పనులు చేపట్టడం. ఈ నూతన చట్టం ద్వారా ఉపాధి హామీ దినాలను 100 నుండి 125 రోజులకు పెంచడం జరిగింది. కూలీలందరికీ పనులు కల్పించడంతో పాటు కూలీల సంఖ్య పెంచుకోవాలని తెలియచేసారు మహిళలు రైతుల అభివృద్ధి మహిళల ఆర్థికాభివృద్ధికి, రైతులకు అవసరమైన కమ్యూనిటీ హాళ్లు, ఏర్పాటుకు ఈ ప్లాన్ ద్వారా ప్రాధాన్యత ఇవ్వాలి. మరియు కేవలం అధికారులు మాత్రమే ఈ ప్రణాళికను తయారు చేయలేరు. మన గ్రామంలోని ప్రతి ఒక్కరూ మహిళలు, యువకులు, రైతులు, కార్మికులు అంతా కలిసి గ్రామసభలో పాల్గొని మన అవసరాలను నిర్భయంగా చెప్పాలి. ఈ వీజీపీపీ అనేది మన గ్రామ భవిష్యత్తుకు ఒక దిక్సూచి లాంటిది. మనమందరం బాధ్యతగా భాగస్వాములై, పారదర్శకమైన ప్రణాళికను రూపొందించి,మన గ్రామాన్ని ఒక ఆదర్శవంతమైన, అభివృద్ధి చెందిన వికసిత్ గ్రామ పంచాయతీగా మార్చుకోవాలని తెలియచేశారు ఈకార్యక్రమంలో బ్యాగరీ సుధాకర్ ఉప సర్పంచ్ హరికృష్ణ వి డి సి చైర్మన్ మంద సాయందర్ బిజెపి మండల్ ప్రెసిడెంట్ అయిండ్ల నర్సారెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ రవి గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి సాయి ప్రసాద్ ప్రశాంత్ రాజు ఆశా వర్కర్స్ విజయలక్ష్మి శిరీష అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ పాపిసేటి రామన్న

కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 2 తెలంగాణ పత్రిక

సంఘ సేవకుడు ఆమనగల్ 5 వార్డు కౌన్సిలర్ ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు పార్టీ శెట్టి రామన్న గారు అమ్రాబాద్ లో నిర్వహించిన కీర్తిశేషులు నోముల పెద్ద మల్లయ్య గౌడ్ గారి దశదినకర్మ కార్యక్రమానికి హాజరై పాల్గొన్నారు నోముల పెద్ద మల్లయ్య గౌడ్ గారు రామన్న గారి క్లాస్ మెంట్ రాజారాం గారి తండ్రి కావడంతో కుటుంబ సభ్యులను పరామర్శించి తన పగడ సంభూతిని తెలియజేశారు ఈ సందర్భంగా మల్లయ్య గౌడ్ గారి చిత్రపటానికి నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో రామన్న మిత్రమండలి సభ్యులు భాస్కరు శీను రాకేష్ భుజంగం తిరుపతి గౌడ్ రాజారాం గౌడ్ బాలింగం గౌడ్ నరసింహా గౌడ్ పద్మయాగౌడ్ మరియు బాల కృష్ణ శేఖర్ రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు




# గాంధీజీ ఆశయాలు అహింసా మార్గం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకం



కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 2 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శతాబ్ది టౌన్షిప్ అధినేత లింగారావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తలకొండపల్లి బస్టాండ్ వద్ద జాతిపిత మహాత్మా గాంధీ జయంతి మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతిలను పురస్కరించుకొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# నెట్టెంపాడు గ్రామపంచాయతీ లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 2 తెలంగాణ పత్రిక

నెట్టెంపాడు లో గాంధీ జయంతి పూరస్కరించుకుని నెట్టెంపాడు గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో జాతిపిత మహాత్మా గాంధీ జి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ధర్మకారి గోపాల్ జి ఇంటర్నేషనల్ అవార్డు గ్రహీత గ్రామపంచాయతీ సర్పంచ్ పద్మ గ్రామపంచాయతీ కార్యదర్శి రాము వార్డు సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి



రేగోడు, తెలంగాణ పత్రిక అక్టోబర్ 2:

మండల కేంద్రమైన రేగోడు లోని గాంధీ విగ్రహానికి శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహాశీ వద్ద కొబ్బరికాయ కొట్టి గాంధీ విగ్రహానికి పూలమాల చేసి పూజలు నిర్వహించి గాంధీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. , ఈ సందర్భంగా రేగోడు బిఆర్ఎస్ పార్టీ రేగోడు గ్రామ అధ్యక్షులు రాచోటి సుభాష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గాంధీ చూపిన బాటలో నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గొల్ల నరసింహులు, మాజీ సర్పంచులు గోపాలకృష్ణ యాదవ్, బాదనపల్లి నరసింహులు, నాయకులు గొల్ల శేఖర్ ,కృష్ణమూర్తి యాదవ్, రాజు కమల్, కురుమ రాములు, చాకలి రాజు, రావుల కోరి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 2 తెలంగాణ పత్రిక



తలకొండపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన జాతిపిత మహాత్మా గాంధీ గారి జయంతి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు జుట్టు తిరుపతి ముదిరాజ్ గారు పాల్గొని మహాత్మా గాంధీ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం మహాత్మా గాంధీ చేసిన అమూల్యమైన సేవలను అహింస మార్గంలో ప్రజలను ఏకం చేసిన ఆయన గొప్ప ఆశలను స్మరించుకున్నారు గాంధీ గారి సత్యం అహింస శాంతి సిద్ధాంతాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు

## టిఫిన్ సెంటర్, కిరాణా స్టోర్ ప్రారంభించిన సర్పంచ్



పాలకుర్తి అక్టోబర్02 (తెలంగాణ పత్రిక):

పాలకుర్తి మండలం మల్లంపల్లి గ్రామంలోగిరగాని సుధాకర్ ఆధ్వర్యంలో నూతనంగా టిఫిన్ సెంటర్ మరియు కిరాణా జనరల్ స్టోర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ముఖ్య అతిథులుగా హాజరై నూతన దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నిత్యావసర సరుకులు, మరియు టిఫిన్ సెంటర్ అందుబాటులో ఉండేలా దుకాణాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజలకు నాణ్యమైన వస్తువులను సరసమైన ధరలకు అందిస్తూ వ్యాపారంలో మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు.

## సమిష్టి కృషితోనే గ్రామ అభివృద్ధి సాధ్యం సర్పంచ్ బొప్పిడి గోపాల్



కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 2 తెలంగాణ పత్రిక

కడ్తాల్ మండలం రావిచేడు గ్రామంలో 8 వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావి చెడు సర్పంచ్ బొప్పిడి గోపాల్ ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు గ్రామ అభివృద్ధి ముందుకు సాగుతున్నామని అన్నారు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు యాదయ్య రవికుమార్ హనుమంత్ నాయక్ రమేష్ మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్ ముదిరాజ్ బి.ఆర్.ఎస్ గ్రామ మాజీ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి నాయకులు బాలకృష్ణ పాండు గోపాల్ రెడ్డి రాములయ్య నరసింహా సురేష్ శ్రావణ్ సోషల్ మీడియా ఇన్చార్జ్ సాయికుమార్ గ్రామపంచాయతీ కార్యదర్శి తిరుపతి నాయక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ టికెట్ వద్దు.. ఎమ్మెల్యే టికెట్ కావాలి

-గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీపై సర్వోత్తమ్ రెడ్డి ఆసక్తి లేదని ప్రచారం

సూర్యాపేట, అక్టోబర్ 02, తెలంగాణ పత్రిక, జిల్లా ప్రతినిధి :



వరంగల్--నల్గొండ--ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థిత్వంపై ఆసక్తికరమైన పరిణామాలు చోటుచేసుకుంటున్నట్లు సమాచారం. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా తన పేరు ప్రకటించడంపై సర్వోత్తమ్ రెడ్డి అసంతృప్తితో ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. తనకు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండానే ఎమ్మెల్సీ అభ్యర్థిగా తన పేరును ప్రకటించారని, తాను గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆలోచనలో లేనని సర్వోత్తమ్ రెడ్డి తన సన్నిహితుల వద్ద పేర్కొన్నట్లు సమాచారం. ఎమ్మెల్సీ టికెట్‌కు బదులుగా సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించాలని ఆయన పార్టీ సీనియర్ నాయకులను కోరుతున్నట్లు తెలుస్తోంది. సూర్యాపేట నియోజకవర్గంతో తన కుటుంబానికి ఉన్న రాజకీయ అనుబంధాన్ని ప్రస్తావిస్తూ, అక్కడి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయాలనే ఆసక్తిని ఆయన అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా ఆయన తండ్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డికి సూర్యాపేట రాజకీయాలతో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ప్రస్తావిస్తున్నట్లు సమాచారం. అయితే ఇప్పటికే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పేరు ప్రకటించిన నేపథ్యంలో అభ్యర్థిని మార్చడం సాధ్యం కాదని పార్టీ అధిష్ఠానం స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లోనే పోటీ చేయాలని సర్వోత్తమ్ రెడ్డిని పార్టీ పెద్దలు ఒప్పించే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి ఆసక్తి చూపకపోవడం కాంగ్రెస్ పార్టీలో చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో అభ్యర్థిత్వంపై నెలకొన్న ఈ పరిణామాలు పార్టీ శ్రేణుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. అయితే సర్వోత్తమ్ రెడ్డి అధికారికంగా తన వైఖరిని వెల్లడించాల్సి ఉంది.

# సూర్యాపేట జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలు

-అక్టోబర్ 31 వరకు నిబంధనలు.. అనుమతి లేకుండా సభలు, ర్యాలీలు, ధర్నాలు నిషేధం

సూర్యాపేట అక్టోబర్ 02, తెలంగాణ పత్రిక , జిల్లా ప్రతినిధి :

శాంతిభద్రతల పరిరక్షణ, జిల్లాలో ప్రశాంత వాతావరణాన్ని కొనసాగించేందుకు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ నరసింహా ఐపీఎస్ తెలిపారు. ఈ నిబంధనలు అక్టోబర్ 31వ తేదీ వరకు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున డీఎస్పీ లేదా అంతకంటే పైస్థాయి పోలీసు అధికారుల నుంచి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, బహిరంగ సభలు, ఊరేగింపులు, ధర్నాలు, ర్యాలీలు, జనసమూహాలు నిర్వహించరాదని ఎస్పీ స్పష్టం



చేశారు. ఆయా కార్యక్రమాలకు సంబంధించిన సన్నాహాలు కూడా అనుమతి లేకుండా చేపట్టరాదని సూచించారు. అలాగే నిషేధిత ఆయుధాలు, కత్తులు, కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు లేదా నేరాలకు ప్రేరేపించే ఇతర వస్తువులను కలిగి ఉండటం నిషేధమని తెలిపారు. ప్రజా జీవనానికి, రాకపోకలకు ఇబ్బంది కలిగించే విధంగా జనసమూహాలు ఏర్పాటు చేయరాదని, అధిక శబ్దం వచ్చే డీజేలు, స్పీకర్లు, మైకులు, ప్రచార రథాలు తదితర శబ్ద పరికరాలను అనుమతి లేకుండా వినియోగించరాదని ఎస్పీ సూచించారు. 30 పోలీస్ యాక్ట్ కింద జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. జిల్లాలో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నా ముందస్తుగా సంబంధిత పోలీసు అధికారులకు దరఖాస్తు చేసుకుని అనుమతి పొందాలని సూచించారు. ప్రజలందరూ పోలీసు శాఖ జారీ చేసిన నిబంధనలను తప్పనిసరిగా పాటించి శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని ఎస్పీ నరసింహా ఐపీఎస్ కోరారు.

# బూడిదిగడ్డ కమ్యూనిటీ హాల్ ఎప్పటికి





-రూ.70 లక్షలు మంజూరై రెండేళ్లు.. అయినా మొదలుకాని పనులు

-శిలాఫలకం వేసి వదిలేశారు..

-ప్రజల ఎదురుచూపులు 10, 11, 49వ డివిజన్ల ప్రజలకు ఉపయోగపడేలా పనులు చేపట్టాలని డిమాండ్

-ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు బూడిదిగడ్డ పరిరక్షణ కమిటీ వినతి

కొత్తగూడెం, అక్టోబర్ 2: (తెలంగాణ పత్రిక)

బూడిదిగడ్డ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని బూడిదిగడ్డ పరిరక్షణ కమిటీ డిమాండ్ చేసింది. రూ.70 లక్షల నిధులు మంజూరై రెండేళ్లు గడిచినా పనులు ప్రారంభం కాకపోవడంపై కమిటీ ప్రతినిధులు, స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 10వ డివిజన్ బూడిదిగడ్డలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 2024లో నిధులు మంజూరయ్యాయని, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శిలాఫలకం ఏర్పాటు చేశారని కమిటీ ప్రతినిధులు తెలిపారు. అయితే ఇప్పటివరకు నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడంతో ప్రజలకు నిరాశే మిగిలిందన్నారు. ఈ నేపథ్యంలో బూడిదిగడ్డలో శిలాఫలకం ఏర్పాటు చేసిన ప్రాంతంలో 10వ డివిజన్‌తో పాటు 11వ, 49వ డివిజన్లకు చెందిన ప్రజలు సమావేశమయ్యారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం ఎందుకు ఆలస్యమవుతోందో పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న ప్రక్రియలను పూర్తి చేసి వెంటనే పనులు ప్రారంభించేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కోరుతూ వినతిపత్రం సమర్పించారు.

**ప్రజలకు ఎంతో అవసరం**

బూడిదిగడ్డతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు కమ్యూనిటీ హాల్ ఎంతో అవసరమని కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు. వివాహాలు, సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు, ఇతర ప్రజా అవసరాలకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజల అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని మంజూరైన రూ.70 లక్షల నిధులను సద్వినియోగం చేస్తూ నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించి పూర్తి చేయాలని కోరారు. నిధులు మంజూరైనా.. పనులు ఎందుకు మొదలు కాలేదు? రెండేళ్ల క్రితమే నిధులు మంజూరై, శిలాఫలకం కూడా ఏర్పాటు చేసినప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడానికి కారణమేంటో సంబంధిత అధికారులు ప్రజలకు స్పష్టత ఇవ్వాలని బూడిదిగడ్డ పరిరక్షణ కమిటీ ప్రశ్నించింది. ఇకనైనా జాప్యం చేయకుండా నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టాలని కోరింది. ఈ కార్యక్రమంలో మాజీ కొత్తగూడెం మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ దామోదర్ యాదవ్, ఈరెల్లి నాగేశ్వరరావు, గొడుగు శ్రీధర్ యాదవ్, కామ్రేడ్ పలనాటి ప్రశాంత్, ఈసం చిన్నస్వామి, సబ్బని సంపత్, ఎండి కాజా, రాజయ్య, రాజు తదితరులతో పాటు బూడిదిగడ్డ బస్తీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధన కోసం గాంధీ విగ్రహం వద్ద నిరసన







-ఆరు డిమాండ్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలి

-టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి

-జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేత

జగిత్యాల, అక్టోబర్ 2 (తెలంగాణ పత్రిక):

జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) జగిత్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి డిమాండ్ చేశారు. ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) పిలుపు మేరకు గాంధీ జయంతి సందర్భంగా జగిత్యాలలోని మంచినీళ్ల బావి వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జర్నలిస్టులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఏఓ కిషన్ కు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా చీటి శ్రీనివాసరావు బెజ్జంకి సంపూర్ణ చారి మాట్లాడుతూ బెంగళూరులో జరిగిన ఐజేయూ కార్యవర్గ సమావేశంలో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని సమావేశం ఆందోళన వ్యక్తం చేసిందన్నారు. మీడియా రంగానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మీడియా సిబ్బందికి రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని రద్దు చేసిన చట్టాల స్థానంలో జర్నలిస్టుల చట్టబద్ధమైన హక్కులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల వేతనాలు ఉద్యోగ భద్రత కోసం నూతన వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పత్రికా స్వేచ్ఛను పరిరక్షించడంతో పాటు మీడియా కార్మికుల సామాజిక ఆర్థిక భద్రతకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. నిలిపి వేసిన రైల్వే పాసులు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న నిర్మాణాత్మక చట్టపరమైన సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న తరహాలో హెల్త్ కార్డులు మంజూరు చేసి క్యాష్‌లెస్ వైద్య చికిత్స అందించాలని టీయూడబ్ల్యూజే నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, డిజిటల్ మీడియా కమిటీ సభ్యులు టీవీ సూర్యం దాడుల కమిటీ సభ్యుడు ఆదిల్ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఎల్లాల రాజేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి శశిధర్ ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# లింగారావు పల్లి లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 2 తెలంగాణ పత్రిక

లింగారావు పల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు గాంధీజీ చూసిన సత్యం అహింస శాంతి మార్గాలను స్మరించుకున్నారు ఈ కార్యక్రమంలో తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగారావు పల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి మహేష్ ఉప సర్పంచ్ బూత్కూరి వెంకటరెడ్డి వార్డు సభ్యులు శివలింగం భాగ్య రమ్య ప్రమోద్ శ్రీజ రాజేష్ సిసి దీప ఎఫ్ఎ రాములు ఆశ వర్కర్ పద్మ వి ఓ ఏ సాత్విక మమత రబ్బాని పార్వతమ్మ సైదమ్మ తదితరులు పాల్గొన్నారు



# గంభీరావుపేటలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 2

సూర్యుడు అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని అహింసే ఆయుధంగా గడగడలాడించిన మహాత్ముడు మహాత్మా గాంధీ అని గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ అన్నారు మండల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాజేందర్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేయగా ఆయా గ్రామాలలో సర్పంచులు జయంతి వేడుకలను ఘనంగా నియమించారు మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి సర్పంచ్ మల్లు గారి పద్మ పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి అహింసా మార్గంలో స్వాతంత్రం తీసుకు వచ్చిన ఘనత మహాత్మా గాంధీకి దక్కుతుందన్నారు.



ప్రతి ఒక్కరూ మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకొని శాంతియుత మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. మహాత్మా గాంధీ ఆశయాలు, సత్యం, అహింసా సిద్ధాంతాలు నేటి సమాజానికి కూడా స్ఫూర్తిదాయకమని అన్నారు. గాంధీజీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుస్తూ సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి



పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి తో పాటు వార్డు సభ్యులు మండల గ్రామపంచాయతీ కార్యాలయ సిబ్బంది వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# హైదరాబాదులో జరిగే స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ సదస్సుకు భారీగా తరలిరావాలి

-ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ బరకుటం తిరుపతి మాదిగ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 2

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు తుడుం ప్రశాంత్ మాదిగ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ సదస్సు హైదరాబాద్ యూనివర్సిటీలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొనాలని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు తుడుం ప్రశాంత్ మాదిగ ఆధ్వర్యంలో పత్రిక ఆవిష్కరణ చేశారు ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గంభీరావుపేట మండల ఇన్చార్జ్ బరుకుటం తిరుపతి మాదిగ ఎంఎస్పి గుండెల్ని బాలరాజ్ మాదిగ మండల కార్యదర్శి రాగాపురం వెంకటేష్ గంభీరావుపేట టౌన్



అధ్యక్షుడు తిరుపతి గంభీరావుపేట సీనియర్ నాయకులు పరశురాములు మాదిగ మాదిగ దమ్మన్నపేట అధ్యక్షులు స్వామి మాదిగ లక్ష్మణ్ మాదిగ మహేందర్ మాదిగ బాలరాజు మాదిగ నరేష్ మాదిగ సంజు మాదిగ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమానికి మండల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తుడుం ప్రశాంత్



మాదిగ కోరారు

# సాటి మనిషికి హాని చేయకపోవడమే నిజమైన అహింస

-జమాతే ఇస్లామి హింద్ సభ్యుడు షేఖ్ అబ్దుల్ బాసిత్

రుద్రంపూర్, అక్టోబర్ 2: (తెలంగాణ పత్రిక)

సాటి మనిషికి ఎలాంటి కష్టం, నష్టం కలిగించకుండా జీవించడమే నిజమైన శాంతి, అహింస అని జమాతే ఇస్లామి హింద్ సభ్యుడు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. అహింస అంటే యుద్ధాలు, హింస, దౌర్జన్యాలు లేకపోవడం మాత్రమే కాదని, సత్యం, ధర్మం, న్యాయాన్ని పాటిస్తూ అందరూ కలిసి మెలిసి ఆనందంగా జీవించడమే నిజమైన శాంతి, అహింస అని పేర్కొన్నారు. పవిత్ర శుక్రవారం సందర్భంగా చుంచుపల్లి మండలం రుద్రంపూర్‌లోని మస్జిద్ ఎ ఖుభాలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. హింస, దౌర్జన్యాలు సమాజంలో అశాంతి, అల్లకల్లోలం సృష్టిస్తాయని, అయితే సమాజంలో మంచిని ప్రోత్సహించకపోవడం, చెడును దూరం చేసేందుకు కృషి చేయకపోవడం వల్ల కలిగే నష్టం అంతకంటే ఎక్కువగా ఉంటుందని అన్నారు. ప్రతి ధర్మం, మతం దేవుడు ఒక్కడేనని చాటిచెబుతు



న్నాయని, మానవులంతా ఒకే దేవుని సంతానమనే భావనతో జీవించాలని సూచించారు. సాటి మనిషిని ప్రేమించడం, ప్రతి ఒక్కరి మంచిని ఆకాంక్షించడమే నిజమైన దైవభక్తి అని అన్నారు. కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఒకరినొకరు గౌరవించుకోవాలని, తెలిసీ తెలియక ఎవరి వల్లనైనా బాధ కలిగితే క్షమించడం దేవుని ప్రేమను పొందేందుకు అసలైన మార్గమని పేర్కొన్నారు. ప్రార్థనా మందిరాలు మానవుల మధ్య ఆప్యాయత, అనురాగాలను పెంపొందిస్తూ సమా జంలో శాంతి, అహింస వర్ధిల్లేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మౌలానా మజహర్, అజీజ్ ఖాన్, షబ్బీర్, అక్రమ్,



మున్వర్, అజ్హర్, షఫీ, మదార్ షమీం, రఫీ, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# కాసు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా గ్రామసభ

కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 02 తెలంగాణ పత్రిక

అభివృద్ధి పనులపై విస్తృత చర్చ తలకొండపల్లి మండలంలోని లింగరావుపల్లి గ్రామంలో గౌరవ సర్పంచ్ శ్రీ కాసు శ్రీనివాస్ రెడ్డి గారి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా VB G RAM G, VGPP ప్రణాళికలపై విస్తృతంగా చర్చించారు.....అవసరమైన కుటుంబాలకు జాబ్ కార్డులు జారీ చేయడం, ప్రజల భాగస్వామ్యంతో ఉపాధి పనులను గుర్తించి VGPPలో చేర్చడం, 200 శాతం Shelf శీట ఔశీతీఎం సిద్ధం చేయడం, గ్రామంలో ఉపాధి అవకాశాలను పెంచడంపై చర్చించారు. అలాగే గ్రామంలోని వనరులు, నీటి వనరులు, నివాస ప్రాంతాలు, ప్రజల అవసరాలను గుర్తించేందుకు =esource Map, Social Map\qT గ్రామసభలో వివరించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను ప్రాధాన్యతా క్రమంలో VGPPలో చేర్చాలని నిర్ణయించారు. ఎల్‌నినో నేపథ్యంలో నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయిస్తూ ఇంకుడు గుంతలు, పంట కుంటలు, ఊట కుంటలు, బోర్‌వెల్ రీచార్జ్, చెరువుల పూడికతీత తదితర పనులను చేపట్టాలని చర్చించారు. సంబంధిత శాఖల సమన్వయంతో అభివృద్ధి, ఉపాధి పనులను సమర్థవంతంగా



పూర్తి చేయాలని గ్రామసభలో నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కాసు కాసు శ్రీనివాస్ రెడ్డి గారు ఉప సర్పంచ్ బూత్కూరి వెంకట్ రెడ్డి గారు పంచాయతీ కార్యదర్శి మహేష్ వార్డు సభ్యులు సురేందర్ రెడ్డి శివలింగం లక్ష్మిదేవి భాగ్య రమ్య-ప్రమోద్ శ్రీజ-రాజేష్ సీసీ దీప ఆశవర్కర్ పద్మ FA రాములు VOA సాత్విక మమత రబ్బానీ గ్రామ నాయకులు పెద్దలు యువకులు గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది....

# కోతులు, పిచ్చి కుక్కల నివారణ కొరకు కొత్తకమిటి ఏర్పాటు

భీమారం, అక్టోబర్ 02, తెలంగాణ పత్రిక :

భీమారం మండల కేంద్రంలో కోతులు కుక్కల నివారణకై కొత్త కమిటీని భీమారం సర్పంచ్ ఉష్కమల్ల విజయలక్ష్మి పున్నం చంద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం కమిటీగా ఏర్పడినటువంటి సభ్యులు మాట్లాడుతూ... మండల కేంద్రంలో పిచ్చి కుక్కలు కోతుల వలన ప్రజలు పడుతున్న బాధలు చూడలేక కమిటీగా ఏర్పడ్డామని తెలిపారు. అదేవిధంగా ఎటువంటి సమస్య వచ్చినా ఈ కమిటీ ముందుండి పరిష్కరిస్తుందని వారు పేర్కొన్నారు. ఇటీవల కాలంలో పిచ్చికుక్కలు కలవడం వల్ల ఇంకా ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని కోతులు కూడా వ్యక్తులపై దాడి చేయడం ఇంట్లో సామాను తీసుకుపోవడం వల్ల వలన మండల ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని వాటి నివారణకు ఈ కొత్త కమిటీ ఏర్పాటు పనిచేస్తుందని



# జర్నలిస్టుల సమస్యలపై దేశవ్యాప్త ఆందోళన




సూర్యాపేట, అక్టోబరు 02, తెలంగాణ పత్రిక, జిల్లా ప్రతినిధి:

జర్నలిస్టుల భద్రత, వేతన బోర్డు (వేజ్ బోర్డు) డిమాండ్లు మరియు ఇతర సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు నిర్వహించారు.

**ముఖ్యమైన విషయాలు - డిమాండ్లు:**

రక్షణ మరియు భద్రత: జర్నలిస్టులకు తగిన భద్రత మరియు రక్షణ కల్పించాలి. ఆరోగ్య భద్రత (హెల్త్ కార్డ్స్): జర్నలిస్టులలో చాలామంది పేద కుటుంబాలకు చెందినవారని, అనారోగ్యం వస్తే వైద్య ఖర్చులు భరించే పరిస్థితి లేనందున వారికి వెంటనే హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఇళ్ల స్థలాలు: జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి, నివాస సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాలను విజ్ఞప్తి చేశారు. యాజమాన్యాల తీరు మరియు వేతనాలు: మీడియా యాజమాన్యాలు జర్నలిస్టులతో పని చేయించుకుంటున్నా, సరైన వేతనాలు లేదా ఆర్థిక మద్దతు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# గాంధీజీ ఆశయాలను ఆచరించాలి

-పట్టభద్రుల సంఘం నాయకులు



మంగపేట, అక్టోబర్ 2 (తెలంగాణ పత్రిక):

మహాత్మా గాంధీ జయంతి వేడుకలను పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మంగపేట మండల కేంద్రంలోని మీ సేవ కేంద్రం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీజీ చేసిన సేవలను స్మరించుకున్నారు. సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత, సేవాభావం వంటి విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. గాంధీజీ ఆశయాలను యువతకు తెలియజేస్తూ సమాజంలో ఐక్యత, సోదరభావం, ప్రజాసేవా దృక్పథాన్ని పెంపొందించాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, విద్య, ఉపాధి, సామాజిక అభివృద్ధి కోసం పట్టభద్రులు ఐక్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల సంఘం నాయకులు గాంధర్ల నర్సింగరావు, రాచకొండ గణేష్, ఏదునూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జెసిబీ-బైక్ ఢీ: ఇద్దరు యువకులు దుర్మరణం

-పాపన్నపేటలోని అయ్యప్ప ఆలయం ముందు చోటు చేసుకున్న ప్రమాదం

-ఓ మృతుడికి పది రోజుల క్రితమే కొడుకు జన్మించాడు

-మృతులు టేక్మాల్ మండలం కాదూలురు గ్రామానికి చెందిన దస్తగిరి, బాబు



పాపన్నపేట, అక్టోబర్ 02:(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రం పాపన్నపేటలోని అయ్యప్ప ఆలయం ఎదురుగా గురువారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాపన్నపేటలోని అయ్యప్ప ఆలయం ఎదురుగా జెసిబీ, ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. బైక్ పై ఇద్దరు యువకులు పాపన్నపేట నుంచి నార్సింగి వైపు వెళ్తుండగా, పాపన్నపేట శివారులోని అయ్యప్ప ఆలయం ముందు ఎదురుగా వస్తున్న జెసిబీని ఢీకొంది. దీంతో బైక్ పై ఉన్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. ఓ యువకుడు ఎగిరిపడి జెసిబీ బ్యానెట్ పై పడ్డాడు. ఇద్దరు యువకులు టేక్మాల్ మండలం కాదూలురు గ్రామానికి చెందిన మొల్ల దస్తగిరి (25), మడిగారి బాబు (30) గా గుర్తించారు. బాబుకు 10 రోజుల క్రితమే కొడుకు జన్మించాడు. దస్తగిరికి ఇంకా వివాహం కాలేదు. ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్ ఐ తుక్కయ్య పేర్కొన్నారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తు అనంతరం వెల్లడి కానున్నాయి.

తెలంగాణ పత్రిక


# తానూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు





-గాంధీజీ ఆశయాలే ఆదర్శంగా ముందుకు

తానూర్:02అక్టోబర్(తెలంగాణ పత్రిక)

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ సుగంధ మాధవరావు పాటిల్ గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి చేసిన సేవలను, అహింసా మార్గంలో స్వాతంత్ర్య సాధన కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి పాటుపడాలని సర్పంచ్ సుగంధ సూచించారు. గ్రామపంచాయతీ సిబ్బంది, అలాగే పరిశుద్ధకార్మికుల సేవలకు సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఏపీఓ శివలింగం, ఉప సర్పంచ్ ఫారుక్, కార్యదర్శి షఫీ ,వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు,తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులర్పించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల అభివృద్ధి: ఎమ్మెల్యే జారె






-స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.. నీటి పొదుపుపై అవగాహన

-ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత

తెలంగాణ పత్రిక దమ్మపేట అక్టోబర్ 2

దమ్మపేట, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. దమ్మపేట మండలంలోని పార్కలగండి, పట్వారిగూడెం, అంకంపాలెం గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా ఉచిత సన్నబియ్యం అందిస్తోందన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఆర్లపెంట గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొని గ్రామాల అభివృద్ధికి రూపొందిస్తున్న సమగ్ర ప్రణాళికలను వివరించారు. అనంతరం నీటి పొదుపుపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని నీటి విలువను ప్రజలకు వివరించారు. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని, భవిష్యత్ తరాలకు నీటి వనరులను కాపాడాలని సూచించారు. ప్రజలు సురక్షితమైన మంచినీటిని మాత్రమే తాగాలని, పరిసరాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా పరిశుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేసి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో మండల అధ్యక్షుడు కక్కిరాల రమేష్, తహసీల్దార్, ఉప కలెక్టర్ మద్దినేని మురళి, మండల అభివృద్ధి అధికారి రవీందర్‌రెడ్డి, రెవెన్యూ అధికారులు బిక్షమయ్య, వీరస్వామి, గృహనిర్మాణ శాఖ నియోజకవర్గ పరిశీలకుడు జి. రాము, సర్పంచులు కూరం అర్జున్‌రావు, మోకాళ్ల గురుమూర్తి, కొమరం సుశీల, మడకం వరలక్ష్మి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాక రమేష్, వాసం శ్రీను, చిన్నశెట్టి యుగంధర్, బొల్లికొండ నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ అహింసతోనే అఖండ భారతావనికి స్వాతంత్ర్యం

-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల, అక్టోబర్ 2 (తెలంగాణ పత్రిక):

మహాత్మాగాంధీ జయంతి వేడుకలు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎస్పీ అశోక్ కుమార్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీజీ సూచించిన శాంతి అహింస సత్యం మార్గంలో ముందుకు సాగాలని గాంధీ సన్మార్గంలో ప్రయాణిస్తూ నమ్మిన సిద్ధాంతాలను విలువలను నిబద్ధతతో ఆచరించడం వల్ల ఆయన కీర్తి ప్రతిష్టలు విశ్వవ్యాప్తం అయ్యాయని అన్నారు.



స్వాతంత్రం కోసం గాంధీజి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం అందించడం కోసం చేసిన పోరాటానికి గాంధీజీ ఎంచుకున్న శాంతి అహింస మార్గం భారతీయులకే కాదు, యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందని అన్నారు. దేశ అభివృద్ధి కోసం నిస్వార్థంగా మనమందరం సేవలు అందించాలని ఆయన ఆశయాల సాధనకు మనందరం కృషి చేయాలని కోరారు. గాంధీజీ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం అని ఆయన ఆశయాలను కొనసాగించడమే మనశీ ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ అరిఫ్ అలీఖాన్ ఆర్ఐలు వేణు సైదులు జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఏడుపాయల మాజీ డైరెక్టర్ నాగప్ప మృతి

-పార్టీకి తీరని లోటు: కాంతారెడ్డి తిరుపతి రెడ్డి

పాపన్నపేట, అక్టోబర్ 02:(తెలంగాణ పత్రిక)



పాపన్నపేట మండల పరిధిలోని ముద్దాపూరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, ఏడుపాయల మాజీ డైరెక్టర్ మాలిస్ నాగప్ప అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. నాగప్ప మృతి విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి కాంతారెడ్డి తిరుపతి రెడ్డి ముద్దాపురం గ్రామానికి వెళ్లి నాగప్ప భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కాంతారెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. మాలిస్ నాగప్ప పార్టీకి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. పార్టీ కార్యకలాపాల్లో నాగప్ప చురుకుగా పాల్గొంటూ అందించిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఆయన మృతి పార్టీకి, స్థానిక నాయకులు, కార్యకర్తలకు తీరని లోటని అన్నారు. నాగప్ప కుటుంబానికి పార్టీ నాయకులు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. నాగప్ప మృతికి పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏడుపాయల మాజీ చైర్మన్లు సాతెల్లి బాలా గౌడ్, పట్లోళ్ల విష్ణువర్ధన్ రెడ్డి, పాపన్నపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలీస్ వెంకట్రాంరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు వడ్ల కుబేరుడు, సర్పంచ్ సాయిరెడ్డి, మాజీ సర్పంచులు లింగారెడ్డి, శ్రీనాథ్ రావు, ఏడుపాయల మాజీ డైరెక్టర్లు ఆంటోనీ, ప్రభుగౌడ్, గౌరీశంకర్, శ్రీనివాస్ రావు, మంద నాగయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దుర్గయ్య, బాబా గౌడ్, అనిల్ రెడ్డి, బీస గోపాల్, వినయ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కసిరెడ్డి, మాణిక్య రెడ్డి, నాయకులు చంద్రమోహన్ గౌడ్, కిరణ్ గౌడ్ గంజి నవీన్, నైముద్దీన్, తలారి సంతోష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ బాలురు, బాలికల అత్య పాత్య ఎంపికలు







తెలంగాణ పత్రిక కరీంనగర్ అక్టోబర్ 2

కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఈరోజు సీనియర్ బాలురు, బాలికల అత్య పాత్య క్రీడా ఎంపికలు ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో బాలురు, బాలికలు ఈ ఎంపికల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ బన్సీలాల్ గారు, ప్రెసిడెంట్ చిరంజీవి, సెక్రెటరీ అశోక్, సీనియర్ వ్యాయామా ఉపాధ్యాయులు సూర్యప్రకాశ్ , రవీందర్, మహేశ్ తదితరులు హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు ఆట నియమాలు, క్రీడా నైపుణ్యాలు, ఎంపిక ప్రక్రియకు సంబంధించిన తగిన సూచనలు మరియు సమాచారాన్ని అందించారు. క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమంలో పాల్గొన్న క్రీడాకారులు, కోచ్‌లు, వ్యాయామ ఉపాధ్యాయులు అజీమ్ రాజు వరలక్ష్మి మరియు నిర్వాహకులు విజయవంతంగా ఎంపికలు నిర్వహించేందుకు సహకరించారు.

# విద్యుత్ షాక్‌కు గురై భార్యాభర్తల మృతి





గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 2

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన గంట దేవయ్య, తండ్రి పెద్ద బాలయ్య, వయస్సు 65 సంవత్సరాలు, కులం మున్నూరు కాపు అతని భార్య గంట లక్ష్మి, వయస్సు 58 సంవత్సరాలు ఇద్దరూ గ్రామ పరిధిలో పొలం కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నారు ప్రతిరోజు తమ పంటను అడవి జంతువుల బారి నుండి కాపాడుకునేందుకు పొలం వద్దకు వెళ్లి పంటను పరిశీలిస్తూ ఉండేవారు. ఈ క్రమంలో పంటను అడవి జంతువుల నుండి రక్షించేందుకు పొలం వద్ద ఉన్న స్టార్టర్ డబ్బా నుండి విద్యుత్ వైరు తీసి, కరెంట్ షాక్ ద్వారా అడవి జంతువులు పొలంలోకి ప్రవేశించకుండా ఏర్పాటు చేసినట్లు తెలిసింది 1-10-2026 సాయంత్రం గంట దేవయ్య గంట లక్ష్మి ఇద్దరూ తమ పొలం వద్దకు వెళ్లారు. అనంతరం 02-10-2026 రోజున గొల్ల నిశాంత్ అనే వ్యక్తి పొలం వైపు వెళ్లగా, వారి పొలం వద్ద ఇద్దరూ విద్యుత్ షాక్‌కు గురై మృతి చెంది ఉండటాన్ని గమనించి, వారి కుమార్తె గంధ్యదపు భాగ్యలక్ష్మికి సమాచారం అందించాడు మృతుల కుమార్తె గంద్యదపు భాగ్యలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఆమె తల్లి తండ్రులు ఇద్దరూ తమ పంటను అడవి జంతువుల నుండి రక్షించుకోవడానికి ఏర్పాటు చేసిన విద్యుత్ వైరు ప్రమాదవశాత్తు తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపింది, వారి మరణం పై ఎవ్వరిపై ఎలాంటి అనుమానము లేదు అని తెలిపారు ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలపై దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు

# మానవత్వం చాటుకున్న గట్లమల్యాల గ్రామస్తులు



**-అంతర్జాతీయ సాఫ్ట్‌బాల్ క్రీడాకారిణి ఈశ్వరికి రూ.2 లక్షల ఆర్థిక సాయం**





**నంగునూరు, అక్టోబర్ 2(తెలంగాణ పత్రిక):**

"మన ఊరి బిడ్డ... దేశం కోసం ఆడబోతోంది... ఆమె కలకు మనమంతా అండగా నిలుద్దాం" --- ఈ ఒక్క ఆలోచన గట్లమల్యాల గ్రామస్తులను ఒక్కతాటిపైకి తెచ్చింది. ఆర్థిక ఇబ్బందులు అంతర్జాతీయ స్థాయిలో దేశానికి ప్రాతినిధ్యం వహించాలనే ఓ ప్రతిభావంతమైన క్రీడాకారిణి కలకు అడ్డంకిగా మారకుండా గ్రామస్తులు మానవత్వాన్ని చాటుకున్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్లమల్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న బానోతు ఈశ్వరి భారత అండర్-15 బాలికల సాఫ్ట్‌బాల్ జట్టుకు ఎంపికై అరుదైన ఘనత సాధించింది. చైనా వేదికగా అక్టోబర్ 12 నుంచి 18 వరకు నిర్వహించనున్న అంతర్జాతీయ అండర్-15 సాఫ్ట్‌బాల్ పోటీల్లో ఆమె భారత జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించనుంది.

**ఆర్థిక ఇబ్బందులు... అయినా లక్ష్యం దేశానికి ప్రాతినిధ్యం**

ఈశ్వరి స్వగ్రామం అక్కన్నపేట మండలంలోని కాపూర్ నాయక్ తండా. అంతర్జాతీయ పోటీలకు చైనా వెళ్లాల్సి రావడంతో ప్రయాణం, ఇతర ఖర్చులు ఆమె కుటుంబానికి భారంగా మారాయి. ప్రతిభ ఉన్నా ఆర్థిక పరిస్థితులు అడ్డంకిగా మారుతున్న విషయం తెలుసుకున్న గట్లమల్యాల జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. రమేశ్ గ్రామస్తుల దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు "ఈశ్వరి విజయం ఒక్క కుటుంబానిది కాదు... మన గ్రామానిదీ, మన ప్రాంతానిదీ, దేశానిదీ" అనే భావనతో ముందుకొచ్చారు.

**రూ.2 లక్షల చేయూత**

ఈశ్వరికి అండగా నిలిచేందుకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు రూ.50 వేల ఆర్థిక సహాయం అందించగా, గట్లమల్యాల గ్రామస్తులు రూ.1.50 లక్షలు సమకూర్చారు. మొత్తంగా రూ.2 లక్షల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం గ్రామ పెద్దల సమక్షంలో సర్పంచ్ ఇంగె నరేశ్ చేతుల మీదుగా ఈశ్వరికి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఈశ్వరిని ఘనంగా సత్కరించి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ వేదికపై దేశానికి ప్రాతినిధ్యం వహించబోతున్న ఈశ్వరి విజయవంతంగా రాణించి భారత కీర్తిని ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. ఈశ్వరి ప్రతిభను గుర్తించి ఆమెను సాఫ్ట్‌బాల్‌లో తీర్చి దిద్దడంలో కృషి చేసిన పీఈటీ రాజ్‌కుమార్ ను సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు తో పాటు గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఒక క్రీడాకారిణి అంతర్జాతీయ స్థాయికి ఎదగడం వెనుక విద్యార్థి కృషితో పాటు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహం, సమాజం అందించే సహకారం ఎంత ముఖ్యమో ఈ కార్యక్రమం చాటిచెప్పింది.

**గ్రామీణ ఐక్యతకు ఆదర్శంగా**

ఒక విద్యార్థిని ప్రతిభను కేవలం అభినందించడమే కాకుండా, ఆమె అంతర్జాతీయ ప్రయాణానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించడం ద్వారా గట్లమల్యాల గ్రామస్తులు గ్రామీణ ఐక్యతకు, మానవత్వానికి ఆదర్శంగా నిలిచారు. ప్రతిభకు ఆర్థిక పరిస్థితులు అడ్డంకి కాకూడదనే గొప్ప సందేశాన్ని ఈ సంఘటన అందించింది. ఒకరి కలను నెరవేర్చేందుకు ఒక ఊరు మొత్తం కదిలితే సాధించలేనిది ఏదీ లేదని గట్లమల్యాల ప్రజలు నిరూపించారు. ఈశ్వరి చైనా వేదికపై భారత జెండాను రెపరెపలాడిస్తూ విజయంతో తిరిగి రావాలని గ్రామస్తులు, ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

# సామాజిక సమానత్వమే గాంధీజీ ఆశయం : సర్పంచ్ బొప్పిడి గోపాల్





**కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 2 తెలంగాణ పత్రిక**

దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మాగాంధీ అహింసామార్గంలో చేసిన పోరాటం చిరస్మరణీయం అని జిల్లా సర్పంచుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావిచేడ్ సర్పంచ్ బొప్పిడి గోపాల్ అన్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గాంధీజీ చిత్రపటానికి సర్పంచ్ బొప్పిడి గోపాల్ ప్రజా ప్రతినిధులు, స్థానికులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.. ఈ సందర్భంగా సర్పంచ్ గోపాల్ మాట్లాడుతూ.. సత్యం, అహింస, శాంతి, సామాజిక సమానత్వం వంటి గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సమానత్వం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.. అనంతరం గ్రామ సభ సమావేశం ఏర్పాటు చేశారు.. ఉప సర్పంచ్ బందరి యాదయ్య, వార్డు సభ్యులు రవికుమార్, హనుమంతు నాయక్, రమేష్, రామస్వామి, బొగురమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ యాదగిరి, మిషన్ భగీరథ సిబ్బంది సురేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి నాయక్, తదితరులున్నారు..

# గాంధీజీ ఆశయాలను ఆచరించాలి: ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో







**తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది అక్టోబరు 02:**

ఏటూరునాగారం: ఐటీడీఏ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బంది కూడా గాంధీజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, పరిశుభ్రత, సేవా భావం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పీఓ సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ అనిల్, డీడీ జనార్ధన్, డీడీ వింగ్ ఏఓ ఆత్రం లింగు, అకౌంట్స్ మేనేజర్ నర్సింగరావు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి



**కామారెడ్డి , అక్టోబర్ 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజేయూ) నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గాంధీగంజ్లో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి. రజనీకాంత్, టి. రాజేష్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు పి. శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం దశాబ్దాలుగా పోరాటం సాగుతోందన్నారు. సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. మీడియా రంగంలో పనిచేస్తున్న విలేకరుల రక్షణకు ప్రత్యేక చట్టాలు లేకపోవడం విచారకరమన్నారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులు, అక్రమ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో భద్రత కోసం ప్రత్యేక జాతీయ రక్షణ చట్టాన్ని తీసుకురావాలని కోరారు.రద్దు చేసిన వర్కింగ్ జర్నలిస్ట్ చట్టాలను పునరుద్ధరించాలని, ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ప్రతినిధులకు నూతన వెజ్బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, ఉచిత, నాణ్యమైన వైద్యం కోసం క్యాష్ లెస్ హెల్త్ కార్డులు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మహనీయుని అడుగుజాడల్లో నడవాలి



**ముధోల్:02అక్టోబర్(తెలంగాణ పత్రిక)**

మండల కేంద్రమైన ముధోల్ తో పాటు మండలంలోని ముద్గల్,ఎడ్ బిడ్, ఆష్ట తదితర గ్రామాల్లో మహాత్మగాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా శుక్రవారం జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా మండల కేంద్రమైన ముధోల్ లోని గాంధీజీ విగ్రహానికి చైతన్య యూత్ అధ్యక్షులు దప్కల్ సాయి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ మహనీయుని అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. సత్యం,సామరస్యం, మాన వత్వం అనే మూడు సిద్ధాంతలతోనే మహాత్ముడి జీవితం గడిచిందన్నారు. బాపూజీ ఆదర్శాలు దేశ ప్రజలకు ఎప్పుడు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. అదేవిధంగా లాల్ బహదూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతన్న యాదవ్, శంకర్, దశరథ్,తాటివార్ రమేష్, వెంకటేష్ గౌడ్, బాబా న్న, విశ్వంబర్,మేకల సాయితో పాటు తదితరులున్నారు

# జాతిపిత మహాత్మాగాంధీ సిద్ధంతాలను ఆచరించాలి

**– జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**



**జగిత్యాల, అక్టోబర్ 02 (తెలంగాణ పత్రిక)**



భారతదేశ జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను గురువారం కలెక్టరేట్లో 157వ జయంతి వేడుకలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్ర పటానికి పూలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. గాంధీ సిద్ధంతాలు ఆశయాలను అందరూ ఆచరించాలని ఆ మహనీయుని దేశానికి చేసిన సేవలను గుర్తుచేస్తూ కొనియాడారు. దేశానికి స్వతంత్ర్యం రావడానికి అహింస శాంతి సిద్ధాంతాలను ఆయుధాలుగా చేసుకుని దేశ ప్రజలను స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనేలా ఉపన్యాసలిస్తూ పాదయాత్రలు చేస్తూ దేశ స్వతంత్ర పోరాటంలో ముఖ్య పాత్ర పోషించిన ఆ మహనీయున్ని నిత్యం స్మరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు కలెక్టరేట్ ఏవో తదితరులు పాల్గొన్నారు.

# వికాసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక పై ప్రత్యేక గ్రామసభ



**తానూర్:02అక్టోబర్(తెలంగాణ పత్రిక)**

మండలంలోని గ్రామపంచాయతీలో వికాసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికలో భాగంగా శుక్రవారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సుగంధ మాధవరావు పాటిల్,ఏపీఓ శివలింగం, సమక్షంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వికసిత్ పంచాయతీ ప్రణాళిక ఉద్దేశం విధానం ప్రాధాన్యతల పైన గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పంచాయతీ పరిధిలోని ప్రజలు భాగాస్వామ్యంలో గ్రామ అభివృద్ధికి అవసరమైన అంశాలను గుర్తించి సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంమని వివరించారు. గ్రామ అభివృద్ధికి ప్రజలు సూచనలు అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ప్రాధాన్యత క్రమంలో పనులను ప్రణాళికలు చేర్చనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఫారుక్, కార్యదర్శి షఫీ, వార్డు సభ్యులు, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు ,నాయకులు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మ గాంధీజీ ఆశయాలను కొనసాగిద్దాం

-అష్ట సర్పంచ్ రావుల లావణ్య -శ్రీనివాస్



ముధోల్:02అక్టోబర్(తెలంగాణ పత్రిక)

మహాత్మ గాంధీజీ ఆశయాలను కొనసాగిద్దామని అష్ట సర్పంచ్ రావుల లావణ్య -శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని అష్ట గ్రామంలో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించారన్నారు. దీంతో గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభను నిర్వహించారు. వి బి జి రాంజీ ఉపాధి హామీ కూలీలకు 120 రోజుల పథకంపై అవగాహన కల్పించారు. ఎల్ నినో ప్రభావం దృష్టిలో పెట్టుకొని ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బోర్ వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్, డ్రైనేజీ సోక్ ఫిట్స్ వాటిపై కూలీలకు తెలియజేశారు. వీబీ జి రాంజీ పని దినాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీబీ జీ రాంజీ టిఏ యోగేష్, పంచాయతీ కార్యదర్శి గంగాధర్,ఉప సర్పంచ్ సావిత్ర కోటయ్య,వార్డ్ సభ్యులు ప్రమీల సురేష్, జ్యోతి సంతోష్, మాజీ సర్పంచ్ కండల అశోక్, వి డిసి సభ్యులు అజయ్ రెడ్డి, భూమేష్,తదితరులు పాల్గొన్నారు.

## చెర్కుపల్లిలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



తెలంగాణ పత్రిక డిండి (చెర్కుపల్లి):

మండలం పరిధిలోని చెర్కుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి మీసాల రామచంద్రయ్య గారు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ మీసాల రామచంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి చిరంజీవులు మాట్లాడుతూ అహింస, సత్యం అనే ఆయుధాలతో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొడ్డు చిట్టెమ్మ పాండు, వార్డు సభ్యులు బుచ్చమ్మ, ప్రేమలత, శ్రీను, వెంకటేష్, అంజయ్య గ్రామ పెద్దలు అడపాల శేఖర్ రెడ్డి మంద వెంకట్ రెడ్డి అడపాల మాధవ రెడ్డి నూనె శ్రీను జాజల శేఖర్ ముత్యాల ప్రశాంత్ రెడ్డి రియు పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి కమిటీ భవనానికి ఎమ్మెల్యే భూమి పూజ



ముధోల్:02అక్టోబర్(తెలంగాణ పత్రిక)

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని గ్రామాభివృద్ధి కమిటీ భవనానికి ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ శుక్రవారం భూమి పూజను చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండేలా కమిటీ భవనాన్ని నిర్మించుకోవాలన్నారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించేందుకు ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ఐక్యంగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి బాటలో పయనించే విధంగా చూసుకోవాలని అన్నారు. అనంతరం ఎమ్మెల్యేను గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు వరగంటి విట్టల్, సభ్యులు, గ్రామస్తులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## మాలిస్ నాగప్ప అంతక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

పాపన్నపేట, అక్టోబర్ 02:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండలం ముద్దాపురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఏడుపాయల దేవస్థానం మాజీ ధర్మకర్త మాలిస్ నాగప్ప అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి ముద్దాపురం గ్రామానికి చేరుకుని నాగప్ప పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నాగప్ప మృతి పార్టీకి, ముద్దాపూర్ గ్రామానికి తీరని లోటని అన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన ఉద్యమంలో నాగప్ప చురుకుగా పాల్గొన్న విషయాన్ని గుర్తు చేశారు. పార్టీ బలోపేతానికి ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ కార్యకర్తలకు అండగా



నిలిచారని పేర్కొన్నారు. నాగప్ప కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏడుపాయల మాజీ చైర్మన్ పట్లోళ్ల విష్ణువర్ధన్ రెడ్డి, పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు గంగుల విష్ణువర్ధన్ రెడ్డి, మండల



సీనియర్ నాయకులు బాబా గౌడ్, పాపన్నపేట మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు వడ్ల కుబేరుడు, సర్పంచ్ సాయిరెడ్డి, మాజీ సర్పంచులు లింగారెడ్డి, మల్లేశం, ఏడుపాయల మాజీ డైరెక్టర్లు ఆంటోనీ, ప్రభు గౌడ్, సంగప్ప, గౌరీ శంకర్, మంద నాగయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దుర్గయ్య, బీస గోపాల్, అనిల్ రెడ్డి, యేసు రత్నం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి ఘన నివాళి

కామారెడ్డి, అక్టోబర్ 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

గాంధీ జయంతి సందర్భంగా కామారెడ్డిలోని మార్కెట్ గాంధి గంజ్ యార్డులో మహాత్మా గాంధీ విగ్రహానికి టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నరాల వెంకటరెడ్డి అధ్యక్షతన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ జీవితం మనకు అహింస, నిజాయితీ, సమానత్వానికి ప్రతీక. ప్రతి ఒక్కరూ వారి ఆశయాలను అనుసరించి సమాజం పట్ల బాధ్యతతో ప్రవర్తించాలి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్



గాంధి గంజ్ లో స్థానిక అధికారులు, జిల్లా టిఎన్జీవోస్ కార్యవర్గ సభ్యులు మరియు పలువురు ప్రజలు పాల్గొని గాంధీజీకి ఘనంగా నివాళులు అర్పించారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్ నాగరాజు జిల్లా కార్యదర్శి, ఎమ్ చక్రధర్ జిల్లా సహాధ్యక్షులు ఎమ్ దేవరాజు జిల్లా కోశాధికారి, జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా గణేష్ , రాజా రెడ్డి, సంయుక్త కార్యదర్శిలు , నవీన్ కుమార్, శ్రీకాంత్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్ సంతోష్ కుమార్, అర్బన్ కార్యదర్శి సృజన్, అర్బన్ ఉపాధ్యక్షులు, కోశాధికారి పవన్ కుమార్ ఎమ్. ఏ. మొయిజ్, ఉద్యోగులు మాసుల స్వామి, భీమ్ కార్, రామచంద్ర గౌడ్ శ్రీనివాస్ , రాజు మరియు మంచు శ్రీనివాస్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల సంఘం ఆధ్వర్యంలో

-ఘనంగా గాంధీ జయంతి వేడుక

పాలకుర్తి,అక్టోబర్02(తెలంగాణ పత్రిక):

పాలకుర్తి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలను, స్వాతంత్ర్య ఉద్యమంలో పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా పాలకుర్తి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్, జనగామ జిల్లా వాసవి సేవాదళ్ అధ్యక్షుడు నాగమళ్ళ సోమేశ్వర్, జనగామ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ లు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ సత్యం, అహింస, శాంతి మార్గాలను ఆయుధాలుగా చేసుకుని దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, స్వచ్ఛత, సేవా మార్గాలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు.సమాజంలో శాంతి, సోదరభావం, ఐక్యతను పెంపొందించేందుకు గాంధీజీ ఆశయాలు నేటికీ ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నాయని వారు అన్నారు. యువత గాంధీజీ జీవిత చరిత్రను, ఆయన సిద్ధాంతాలను తెలుసుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అహింస, సత్యాగ్రహం, స్వదేశీ, స్వావలంబన వంటి గాంధీజీ ఆలోచనలు భారత స్వాతంత్ర్య పోరాటంలో ప్రజలను ఏకతాటిపైకి



తీసుకువచ్చాయని గుర్తుచేశారు. గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తమ్మి రాంబాబు, కోశాధికారి వనమాల శ్రీనివాస్,అదనపు కార్యదర్శి పబ్బ సంతోష్,రాష్ట్ర నాయకులు మాధంశెట్టి వెంకన్న, బోనగిరి సాగర్,జిల్లా నాయకులు చిదర జగదీశ్, తమ్మి క్రిషమూర్తి, బజ్జూరి వేణుగోపాల్,బోనగిరి కృష్ణమూర్తి, మారం శ్రీనివాస్, నంగునూరి రవీందర్,అల్లాడి వెంకటేశ్వర్లు, రాపాక రమేష్, బొగ్గారపు నాగరాజు,గట్టు బాలనరసయ్య,చారగొండ్ల రవి కుమార్, గజ్జి రాజు,ఆర్యవైశ్య సంఘం నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, వాసవి సేవాదళ్ సభ్యులు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి నివాళులర్పించారు.

## మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలి



-అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది అక్టోబరు 02:

మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గాంధీ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు గాంధీజీ ఫోటోకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా ఉన్నతాధికారులు స్మరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గాంధీజీ



1869 అక్టోబర్ 2 న గుజరాత్ లోని పోరుబందర్‌లో జన్మించారని తెలిపారు. ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడని, సత్యము, అహింసలు గాంధీజి నమ్మే సిద్ధాంత మూలాలని, సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలని, అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటి చెప్పారని వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్, డిఐఓ అప్పలనాయుడు, జిఎం ఇండస్ట్రీస్ సిద్దార్థ రెడ్డి, ఎస్.సి కార్పొరేషన్ ఈడి ధర్మ నాయక్, డిపిఆర్ఓ రఫిక్, కలెక్టరేట్ పర్యవేక్షకులు మహేష్ బాబు, ఈడిఎం దేవేందర్, కాంప్లెక్స్ లోని సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి భూమిపూజ

పాలకుర్తి,అక్టోబర్ 02(తెలంగాణ పత్రిక):

పాలకుర్తి మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటు కోసం శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎడవెల్లి సోమచందర్ ఆధ్వర్యంలోలి జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ సామాజిక న్యాయం, సమానత్వం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను భవిష్యత్ తరాలకు పరిచయం చేయడంతో పాటు, సామాజిక సమానత్వంపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.



# వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

-ఐజెయు ములుగు జిల్లా:

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి అక్టోబరు 02:



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజెయు) యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు ఎండి షఫీ అహ్మద్, యూనియన్ జిల్లా నాయకులు యూనియన్ సభ్యులు ఆధ్వర్యంలో అక్టోబర్ 2న దేశవ్యాప్త జర్నలిస్టుల డిమాండ్ల దినోత్సవం భాగంగా ములుగు జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం నుండి గాంధీ పార్క్ వద్ద వరకు ర్యాలీగా వచ్చి గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం తెలిపి జర్నలిస్టుల డిమాండ్ వినత పత్రాన్ని గాంధీ విగ్రహం వద్ద సమర్పించి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించి నిరసన తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే( ఐజేయు) యూనియన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండల కేంద్రంలో యూనియన్ సభ్యులు నిరసన కార్యక్రమం తెలియజేశారు..

**జర్నలిస్టులు డిమాండ్స్**

-నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి
-మీడియా సిబ్బందికి రక్షణ కల్పించాలి...అందుకు ప్రత్యేక చట్టం తేవాలి
-రద్దు చేయబడిన చట్టాల స్థానంలో చట్టబద్ధంగా హక్కులు పునరుద్ధరించాలి..
-నూతన వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలి
-రాష్ట్రంలో ఇళ్లస్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలి
-జర్నలిస్టుల భద్రతా కోసం చట్టం

**1.నూతన మీడియా కమిషన్ ఏర్పాటు:**

చివరి పత్రికా కమిషన్ తన నివేదికను నాలుగు దశాబ్దాల క్రితం, 1982లో సమర్పించింది. బ్రాడ్‌కాస్ట్ టెలివిజన్, ఆన్‌లైన్ పోర్టల్స్ మరియు అల్గారిథమిక్ సోషల్ మీడియా నెట్‌వర్క్‌ల విపరీతమైన పెరుగుదల ఒక సమగ్ర సమీక్షను కోరుతోంది. ఆధునిక జర్నలిజంలో యాజమాన్య కేంద్రీకరణ, నియంత్రణ చట్టాలు, డిజిటల్ మానిటైజేషన్ మరియు నైతిక పద్ధతులను పరిశీలించడానికి ఒక కొత్త మీడియా కమిషన్ తక్షణమే అవసరం.

**2. పాత్రికేయుల భద్రత కోసం జాతీయ చట్టం తీసుకురావడం:**

దేశవ్యాప్తంగా పాత్రికేయులు శారీరక హింస, దురుద్దేశపూర్వక విచారణ మరియు డిజిటల్ వేధింపులతో సహా పెరుగుతున్న వృత్తిపరమైన ప్రమాదాలను ఎదుర్కొంటున్నారు. పాత్రికేయులు మరియు వార్తా సంస్థల భౌతిక భద్రత మరియు చట్టపరమైన రక్షణను నిర్ధారించే ఒక ప్రత్యేక కేంద్ర చట్టాన్ని తీసుకురావాలని, తద్వారా వారు భయం లేదా ప్రతీకారం లేకుండా తమ ప్రజాస్వామ్య విధులను నిర్వర్తించగలరని టీయూడబ్ల్యూజే కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తోంది.

**3. రద్దు చేయబడిన వర్కింగ్ జర్నలిస్ట్ చట్టాల కింద చట్టబద్ధమైన హక్కుల పునరుద్ధరణ:**

1955 నాటి వర్కింగ్ జర్నలిస్ట్స్ అండ్ అదర్ న్యూస్ పేపర్ ఎంప్లాయీస్ (కండిషన్స్ ఆఫ్ సర్వీస్) అండ్ మిస్లేనియస్ ప్రొవిజన్స్ యాక్ట్ మరియు 1958 నాటి వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఫిక్సేషన్ ఆఫ్ రేట్స్ ఆఫ్ వేజెస్) యాక్ట్‌ల స్థానంలో కొత్త లేబర్ కోడ్‌లను తీసుకురావడం వల్ల, న్యూస్‌రూమ్ నిపుణుల ప్రాథమిక ఉద్యోగ భద్రత, చట్టబద్ధమైన పని పరిస్థితులు మరియు ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాలు తీవ్రంగా బలహీనపడ్డాయి. ఈ ప్రత్యేక చట్టపరమైన రక్షణలను పునరుద్ధరించాలని టీయూడబ్ల్యూజే డిమాండ్ చేస్తోంది.

**4. కొత్త వేతన మండలి ఏర్పాటు:**

2007లో మజితియా వేతన మండలిని ఏర్పాటు చేసి దాదాపు రెండు దశాబ్దాలు గడిచాయి. పెరుగుతున్న ద్రవ్యోల్బణం మరియు జీవన వ్యయాలకు అనుగుణంగా ఇతర రంగాలలో ఎప్పటికప్పుడు వేతన సవరణలు జరుగుతుండగా, జర్నలిస్టులు మరియు జర్నలిస్టు-యేతర మీడియా సిబ్బంది మాత్రం స్తబ్దుగా ఉన్న ఆదాయాలను ఎదుర్కొంటున్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మరియు డిజిటల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లన్నింటికీ వర్తించేలా ఒక కొత్త వేజ్ బోర్డు తక్షణమే ఏర్పాటు చేయాలి.

**5.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన ఎన్నికల** ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళు, ఇళ్లస్థలాలు ఇవ్వాలి.

**6.జర్నలిస్టులకు ఉద్యోగులకు ఇచ్చిన విధంగా** హెల్త్ కార్డులు అందించి క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అందించాలని టీయూడబ్ల్యూజే కోరుతోంది. 2026 అక్టోబర్ 2న "డిమాండ్ల దినోత్సవం" ను ప్రదర్శనలు, ధర్నాలు, సమావేశాలు నిర్వహించడం ద్వారా, అలాగే స్థానిక ప్రజాప్రతినిధులకు మరియు అధికారులకు వినతిపత్రాలు సమర్పించడం ద్వారా చురుకుగా పాటించాలని రాష్ట్రంలోని పాత్రికేయ సంఘాలు, ప్రెస్ క్లబ్‌లు మరియు పౌర సమాజ సమూహాలకు టీయూడబ్ల్యూజే విజ్ఞప్తి చేసింది.

# నిజాంసాగర్ చౌరస్తాలో చెన్నై షాపింగ్ మాల్, కిసాన్ షాపింగ్ మాల్ ప్రారంభం

-విశిష్ట అతిథిగా పాల్గొని ప్రారంభించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి ,అక్టోబర్ 2,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి పట్టణంలోని నిజాంసాగర్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన చెన్నై షాపింగ్ మాల్ , కిసాన్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ విశిష్ట అతిథిగా హాజరై షాపింగ్ మాల్స్‌ను లాంఛనంగా ప్రారంభించారు.

**ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ**

కామారెడ్డి పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో కొత్తగా వాణిజ్య సంస్థలు, షాపింగ్ మాల్స్ ఏర్పాటు కావడం శుభపరిణామమని అన్నారు. స్థానిక ప్రజలకు నాణ్యమైన వస్తువులు, మెరుగైన సేవలు అందుబాటులోకి రావడంతో పాటు పట్టణంలో వాణిజ్య కార్యకలాపాలు మరింత విస్తరించేందుకు ఇలాంటి సంస్థలు దోహదపడతాయని తెలిపారు. కామారెడ్డి పట్టణంలో వ్యాపార, వాణిజ్య రంగం అభివృద్ధి చెందడం వల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని షబ్బీర్ అలీ పేర్కొన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు స్థానిక వ్యాపారులకు కూడా కొత్త అవకాశాలు ఏర్పడతాయని అన్నారు. చెన్నై షాపింగ్ మాల్, కిసాన్ షాపింగ్ మాల్ యాజమాన్యాలకు అభినందనలు తెలిపిన షబ్బీర్ అలీ వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను సరసమైన ధరలకు అందిస్తూ ప్రజల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. కామారెడ్డి పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, మౌలిక వసతుల కల్పనతో పాటు వ్యాపార, వాణిజ్య రంగం అభివృద్ధికి అనుకూలమైన వాతావరణం ఏర్పడేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి, మాజీ డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్, కామారెడ్డి పిఎసిఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు గంప ప్రసాద్ , ఇప్ప శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజా గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు భూమని బాలరాజ్, కౌన్సిలర్లు అంజాద్, కన్నయ్య, వాజిద్, జావిద్, కాళ్ల గణేష్, మజీద్, అఖిల, చిట్టిబాబు,గ్యార సాయిలు, లడ్డు, గంగాధర్, అలీబిన్ అబ్దుల్లా, మహేష్, తాటి ప్రసాద్, భూపతి,లక్కపత్ని గంగాధర్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజ్మత్, మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు సిరాజుద్దీన్, ముబషీర్, ఖదీర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మంత్రి సుమప్రియ, నాగరాణి, శిరీష, నుస్రత్ బేగం, వైద్య కిష్టరావు, ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు డేవిడ్, అనిరుద్, సుఫియన్ నువ్వు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి సందర్భంగా నిజాంసాగర్‌లో ఘన నివాళులు



జుక్కల్ ఆర్సీ /(తెలంగాణపత్రిక) అక్టోబర్ 02

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నిజాంసాగర్ మండల కేంద్రంలోని గాంధీజీ విగ్రహానికి నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రజా పండరి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశ సేవను, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన చారిత్రాత్మక పాత్రను స్మరించుకున్నారు. సత్యం, అహింస, సహనం, మానవత్వం వంటి గాంధీజీ ఆశయాలు నేటి సమాజానికి సైతం మార్గదర్శకమని ప్రజా పండరి పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సత్యం, అహింస మార్గంలో సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండలంలోని గ్రామ సర్పంచులు, గ్రామ అధ్యక్షులు, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బాపూజీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు పయనించాలి



ముధోల్:02అక్టోబర్(తెలంగాణ ఎక్స్ ప్రెస్)

బాపూజీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు పయనించాలని ఎంపీవో శివ కుమార్ అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యా లయంలో మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా జరు పుకున్నారు. ముందుగా గాంధీజీ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రాన్ని సాధించి పెట్టిన జాతిపిత మహాత్మా గాంధీజీ అన్నారు. గాంధీజీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

# పలు అభివృద్ధి పనులపై తీర్మానం



జగిత్యాల, అక్టోబర్ 2 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామ పంచాయతీలో పలు అభివృద్ధి పనుల అంశాలపై గ్రామ సర్పంచ్ కట్ట రాజేందర్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించి తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగరాజం, పంచాయతీ కార్యదర్శి హుమే ఉమేరా, పాలకవర్గ సభ్యులు సునీత అనిల్ శారద గంగాధర్ విజయ్ గణేష్ తిరుపతి గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, వెటర్నరీ డాక్టర్ నరేష్ రెడ్డి ఏఎన్ఎంలు అంగన్వాడీ టీచర్లు వివోలు ఆషా వర్కర్స్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ం

# కోటగిరిలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి



కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 2

కోటగిరి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బర్ల మధుకర్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బర్ల మధుకర్ మాట్లాడుతూ.... సత్యం, అహింసా, శాంతి, సహనం అనే విలువలను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు మహాత్మా గాంధీ అని అన్నారు. స్వతంత్ర సమరంలో గాంధీజీ చూపిన అహింస మార్గం ప్రజలను ఏకం చేసిన నాయకత్వం దేశ చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. గాంధీజీ కలలు కన్నా స్వచ్ఛమైన సమానత్వం కలిగిన సామాజిక న్యాయంతో కూడిన భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తన వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సందీప్ వార్డు మెంబర్లు అంగన్వాడీ టీచర్లు డి. విజయలక్ష్మి గంగామణి ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటలక్ష్మి ఇమ్మడి నవీన్ జిపి కారోభారీ శేఖర్ గ్రామపంచాయతీ సిబ్బంది ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

-మర్కోడులో గాంధీజీ చిత్రపటానికి నివాళులు



ఆళ్లపల్లి అక్టోబర్ 2 (తెలంగాణ పత్రిక)

మండలవ్యాప్తంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పలు గ్రామపంచాయతీల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మర్కోడు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సుతారి రమాదేవి, ఉపసర్పంచ్ వగలబోయిన సతీష్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. గాంధీజీ దేశానికి అందించిన సేవలు, సత్యం, అహింసా సిద్ధాంతాలు నేటి తరానికి ఆదర్శప్రాయమన్నారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛ భారత సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రామాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

-ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



కామారెడ్డి , అక్టోబర్ 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ , మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకల్లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొని వారి చిత్రపటాలకు పుష్పంజలి గాటించి నివాళిలు అర్పించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు సందీప్, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, మాజీ గ్రంధాలయ చైర్మన్ రాజేశ్వర్, మండల అధ్యక్షులు రాజగౌడ్, సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అద్దంకి-నార్కెట్పల్లి హైవే పై రోడ్డు ప్రమాదం డీసిఎం డ్రైవర్ మృతి



మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 02:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం కిష్టాపురం గ్రామ శివారులో గురువారం రాత్రి నార్కట్‌పల్లి--అద్దంకి రహదారిపై కిష్టాపురం భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో జరిగిన రోడ్డు డీసీఎం డ్రైవర్ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లా న్యూజెండ్ల గ్రామానికి చెందిన అమ్మిరెడ్డి క్రిష్ణారెడ్డి 52డీసీఎం డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఆయన దర్శి నుండి హైదరాబాద్‌కు కరివేపాకు లోడుతో వెళ్తుండగా, భారత్ పెట్రోల్ బంక్ సమీపంలోకి చేరుకున్న సమయంలో ముందుగా వెళ్తున్న గుర్తు తెలియని వాహనాన్ని వెనుక వైపు నుండి ఢీకొట్టారు. ప్రమాదం తీవ్రతకు డీసీఎం రోడ్డు ఎడమ వైపునకు ఒరిగిపడగా, క్రిష్ణారెడ్డి వాహనంలో ఇరుక్కుపోయి తీవ్ర గాయాలపాలై సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీసి మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ లక్ష్మయ్య తెలిపారు. ప్రమాదానికి కారణమైన గుర్తు తెలియని వాహనం మరియు దాని డ్రైవర్‌ను గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగుతోందన్నారు. ప్రజలు రహదారులపై వాహనాలను అప్రమత్తంగా, జాగ్రత్తగా నడుపుతూ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ ఐ కోరారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షునికి సన్మానం



భీమారం, అక్టోబర్ 02, తెలంగాణ పత్రిక :

భీమారం మండల కేంద్రానికి చెందిన దాసరి ప్రకాష్ ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్, భీమారం మండల అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా అతనికి భీమారం గ్రామ సర్పంచ్ ఉష్క మళ్ళ విజయలక్ష్మి పున్నశీ చందు మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోడేటి రవి శాలువాతో సన్మానించడం జరిగింది. అనంతరం ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దాసరి ప్రకాష్ మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి న కాంగ్రెస్ పార్టీకి తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అదేవిధంగా పార్టీ అభివృద్ధికి తనవంతుగా అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కొత్త సత్తిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రాజ్ కుమార్ నాయక్, ఉష్కమల్ల శ్రీనివాస్, గుండు తిరుపతి, ఆవుల సురేష్, భోగే శ్రీనివాస్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, తగరం మొండి, మరియు కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- రాంపూర్ సర్పంచ్ నిర్మల శ్రీశైలం యాదవ్

కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 2 తెలంగాణ పత్రిక



జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామ పంచాయతీలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీజీ దేశానికి అందించిన సేవలు,స్వాతంత్ర్య సాధన కోసం చేసిన పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.సత్యం, అహింస, శాంతి, సోదరభావం వంటి గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు.ప్రజాసేవకు ప్రాధాన్యతనిస్తూ, సమాజంలో ఐక్యతను పెంపొందిస్తూ ముందుకు సాగడమే గాంధీజీకి అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అనంతరం మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా ఎదీ-+ =ావీ+, జల్ జీవన్ మిషన్ పనులపై రాంపూర్ గ్రామ పంచాయతీ ఆవరణంలో ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు,గ్రామ కార్యదర్శి రవీందర్,వార్డు సభ్యులు దొరిబాయి లాలమ్మ-జంగయ్య,కాకి రాము, తిక్కల జంగయ్య,పబ్బ రమేష్, చంద్రకళ సుధాకర్,మత్స్యకార సొసైటీ జనరల్ సెక్రటరీ చిల్కం శేఖర్,మాజీ సర్పంచ్ మనమ్మ-యాదయ్య,మాజీ ఎంపీటీసీ కటికల భీమమ్మ-యాదయ్య, జర్నలిస్టు మీసాల మహేష్,మాజీ వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు,నాయకులు షర్ఫుద్దీన్, విజయ్ కుమార్, రొయ్యల మహేష్, పాండు రెడ్డి,అంజన్ రెడ్డి,బండారు వెంకటేష్,బి ఎల్ ఓ మద్ది కృష్ణారెడ్డి, హరికృష్ణ, శ్రీను,రోయ్యల రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ సాంగ్ షూటింగ్‌లో జానులిరితో కలిసి సందడి చేయనున్న దండు సారయ్య

తెలంగాణ పత్రిక, ఇల్లందు ఆర్సీ(అక్టోబర్2):

సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని భూపాలపల్లి జిల్లాలోని కమలాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక బతుకమ్మ సాంగ్ షూటింగ్‌లో ఇల్లందు 13వ వార్డు కౌన్సిలర్, జననేత దండు సారయ్య పాల్గొని సందడి చేశారు. ప్రముఖ ఫోక్ డాన్సర్ జానులిరితో కలిసి ఆయన సాంగ్ షూటింగ్‌లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, జానపద కళలు, బతుకమ్మ పండుగ వైభవాన్ని ప్రతిబింబించేలా ఈప్రత్యేక సాంగ్‌ను రూపొందిస్తున్నారు. భూపాలపల్లి ప్రాంతంలోని ప్రకృతి అందాల మధ్య కొనసాగిన షూటింగ్‌లో పలువురు కళాకారులు, డాన్సర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మ పండుగ గొప్పతనాన్ని, తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతను ప్రతిబింబించేలా పాటను రూపొందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సాంగ్ షూటింగ్ సందర్భంగా భూపాలపల్లి జిల్లా డాన్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఇల్లందు 13వ వార్డు



కౌన్సిలర్ దండు సారయ్య, ప్రముఖ ఫోక్ డాన్సర్ జానులిరిలను ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దండు సారయ్య మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని, మన జానపద కళలు, కళాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని అన్నారు. కళాకారులకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. తెలంగాణ పండుగలు, జానపద కళలు, సంప్రదాయాలను ప్రజలకు మరింత చేరువ చేసేవిధంగా రూపొందుతున్న బతుకమ్మ సాంగ్ విజయవంతం



కావాలని ఆకాంక్షించారు. ఈ సాంగ్ చిత్రీకరణలో భూపాలపల్లి జిల్లా డాన్స్ యూనియన్ ప్రతినిధులు, డ్యాన్సర్స్, యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు దుర్గం రమేష్ , రాజేష్, జిల్లా అధ్యక్షులు గణేష్, కళ్యాణ్, బబ్లూ, అఖిల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌స్టేషన్‌ను ముట్టడించిన బాగిర్తి పల్లి రైతులు

కామారెడ్డి, అక్టోబర్ 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

వర్షాభావ పరిస్థితులతో అల్లాడుతుంటే మరోవైపు త్రీఫేస్ కరెంట్ సరఫరాలో నిరంతరం కోతలు విధించడాన్ని నిరసిస్తూ కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం బాగిర్తిపల్లి గ్రామంలో రైతులు శుక్రవారం పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీవ్రస్థాయిలో నినాదాలు చేశారు. వర్షాలు లేక బోర్లల్లో నీరు తగ్గిపోతున్న తరుణంలో, సక్రమంగా త్రీఫేస్ కరెంట్ సరఫరా చేయకపోవడం వల్ల సాగు చేసిన పంటలు ఎండిపోయి తీవ్రంగా దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.



ట్రాన్స్‌కో అధికారులు వచ్చి స్పష్టమైన హామీ ఇచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని స్పష్టం చేశారు. విషయం తెలుసుకున్న ట్రాన్స్‌కో ఏఈ సంకీర్త్ అక్కడికి చేరుకుని మాట్లాడారు. కరెంట్ తరచూ ట్రిప్ అవ్వడం వల్లే సరఫరాలో అంతరాయం ఏర్పడిందని, త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయితే ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 24 గంటల ఉచిత విద్యుత్ సక్రమంగా అందించాలని, లేనిపక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని రైతులు హెచ్చరించారు. అనంతరం సమాచారం అందుకున్న భిక్కనూరు ఎస్ఐ అనిల్ నేతృత్వంలో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రైతులను శాంతింపజేసే యత్నం చేశారు. రైతులు వెనక్కి తగ్గకపోవడంతో గంట తర్వాత పోలీసులు ఆందోళనకారులను బలవంతంగా పక్కకు తప్పించారు. దీంతో పోలీసుల తీరుకు నిరసనగా నినాదాలు చేశారు.

## మిర్యాలగూడ పట్టణంలోని డంపింగ్ యార్డ్ సందర్శించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



-డంపింగ్ యార్డ్ లో నిల్వ ఉన్న చెత్తను త్వరగా పరిశుభ్రం చేయాలని అధికారులకు ఆదేశించిన ఎమ్మెల్యే

మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 2:
(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలో డంపింగ్ యార్డును సందర్శించిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధ - బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష - నవీన్ కుమార్, మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజ రెడ్డి, ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ పట్టణంలోని డంపింగ్ యార్డును సందర్శించి డంపింగ్ యార్డులో చెత్త నిర్వాహణ, వ్యర్థాల నిర్వహణ పద్ధతులు మరియు చుట్టుపక్కల నివసించే ప్రజలు ఎదుర్కొంటున్న దుర్గంధం, వాసన, ఆరోగ్య సమస్యల పై అధికారులతో మాట్లాడారు. డంపింగ్ యార్డులో నిల్వ ఉన్న చెత్తను త్వరగా ప్రాసెస్ చేయడానికి, పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత పురపాలక (మున్సిపల్) అధికారులకు మరియు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ?పట్టణంలో పారిశుధ్యం సరిగ్గా ఉండేలా చూడటంతో పాటు, డంపింగ్ యార్డు వల్ల స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆధునిక పద్ధతులు అవలంబించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది, బిఎల్ఆర్ బ్రదర్స్, తదితరులు పాల్గొన్నారు.



# పామాయిల్ దిగుమతి సుంకాల తగ్గింపుపై మండిపడ్డ రైతు సంఘం: అప్పారావుపేట ఫ్యాక్టరీ ఎదుట ధర్నా

తెలంగాణ పత్రిక దమ్మపేట అక్టోబర్ 2

దమ్మపేట: పామాయిల్ దిగుమతి సుంకాలను తగ్గించడంతో టన్నుకు రూ. 384 మేర ధర పడిపోవడాన్ని నిరసిస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అప్పారావుపేట ఫ్యాక్టరీ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఫ్యాక్టరీ మేనేజర్ నాగబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు దొడ్డా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్ల ఏ పంటకూ సరిగ్గా గిట్టుబాటు ధర లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లో గత 40 ఏళ్లుగా చిన్న, పెద్ద రైతులందరూ పామాయిల్ సాగుపైనే ఆధారపడి జీవిస్తున్నారని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తిరోగమన విధానాల వల్ల నేడు పామాయిల్ సాగు ప్రమాదంలో పడిందన్నారు. విదేశాల ఒత్తిళ్లకు తలొగ్గి దిగుమతి సుంకాలు పూర్తిగా ఎత్తివేసేలా నిర్ణయాలు తీసుకోవడం వల్లే నేడు పామాయిల్ ధరలు ఘోరంగా పతనమవుతున్నాయని దుయ్యబట్టారు. దేశీయ వ్యవసాయ రంగాన్ని స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీలకు ధారదత్తం చేసేలా కేంద్ర విధానాలు ఉన్నాయని విమర్శించారు. పామాయిల్



రంగాన్ని, రైతుల ప్రయోజనాలను కాపాడుకోవడానికి ప్రతీ ఒక్కరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అలాగే పామాయిల్ టన్నుకు రూ. 15,000 చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్, మండల కన్వీనర్ మురహరి రఘు, రామకృష్ణ, బాబురావు, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో గ్రామసభ నిర్వహణ





-బస్టాండ్ లో కట్టిన పెట్రోల్ బంక్ ని తొలగించే అధికారం మాది కాదు ఆర్టీసీ సంస్థది

-సర్పంచ్ పగడాల

తెలంగాణ పత్రిక/దమ్మపేట(అక్టోబర్ 02)

వీబీ–జీ రామ్ జీ పథకంపై నిర్వహించే గ్రామ సభను శుక్రవారం దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పగడాల రమాదేవి, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, కార్యదర్శి కొల్లు దుర్గారావు అధ్యక్షతన నిర్వహించారు. గాంధీ జయంతి సందర్భంగా మహాత్ముడి చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ ప్రతీ గ్రామం తన అవసరాలను తానే తీర్చుకునే ఒక స్వయం సమృద్ధి గల వ్యవస్థగా గ్రామ స్వరాజ్యం గా ఉండాలని ఆకాంక్షించిన మన జాతిపిత మహాత్మా గాంధీ అన్నారు. తదనంతరం గ్రామ సభ ను ఉద్దేశించి కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో నూతనంగా ప్రవేశపెట్టిన "వికసిత్ భారత్ – గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ గ్రామీణ్ చట్టం అమలు, ప్రణాళికల రూపకల్పన ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. కొత్త వీబీ–జీ రామ్ జీ చట్టానికి ఉన్న మార్పులను, వేతనదారులకు ఇచ్చేవి, పని దినాల పెంపు, పనుల గుర్తింపు, గ్రామ పంచాయతీ పరిధిలో ఏ పనులు చేపట్టాలి, కొత్తగా పనులకు వచ్చే కుటుంబాలను గుర్తించి, వారికి గ్రామీణ రోజ్ గార్ గ్యారెంటీ కార్డులను మంజూరు చేసే ప్రక్రియను, ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు, కాలువల మరమ్మతులు, చెరువుల పునరుద్ధరణ, పంటల నిల్వ కోసం గిడ్డంగులు, ఎండ పెట్టే ప్లాట్ ఫారాలు, రోడ్ల నిర్మాణం తదితర దాదాపు 318 నుండి 375 రకాల పనులు ఉన్నాయని కార్యదర్శి కొల్లు దుర్గారావు, ఫీల్డ్ అసిస్టెంట్ గొల్లపల్లి వెంకటేష్ సభలో పాల్గొన్న ప్రజలకు తెలియజేశారు. గ్రామస్తులు గ్రామంలో గల సమస్యలపై సర్పంచ్ కి వినతి పత్రాలు ఇచ్చారు. గ్రామస్తులు దమ్మపేట మండల కేంద్రంలో గల సువిశాల బస్టాండ్ ప్రాంగణంతో కూడిన బస్టాండ్ కావాలని పంచాయతీ పర్మిషన్ లేకుండా గ్రామస్తుల అభిప్రాయాలు తెలుసుకోకుండా పోలీసులను పెట్టి దౌర్జన్యంగా కట్టిన పెట్రోల్ బంకును వెంటనే కోర్ట్ ఆదేశాల మేరకు నిర్మాణాలను కూల్చాలి అని, పంచాయతీ పాలక వర్గం వెంటనే తీర్మానం చేసి సంబంధిత అధికారులకు నోటీసులు ఇవ్వాలి అని, రానున్న రోజుల్లో పోలవరం ప్రాజెక్టు పూర్తి అయితే సుమారు 100కు పైగా బస్ సర్వీసులు దమ్మపేట గుండా ప్రయాణిస్తాయి అని భవిష్యత్తు తరాలు బస్ ఎక్కే పరిస్థితి లేక నడి రోడ్డు పై కనిపించి కనిపించని సందులో ఉన్న బస్టాండ్ లో మహిళలకు భద్రత ఎక్కడ ఉంటుంది అని, నామ మాత్రంగా బస్టాండ్ లోకి పిర్యాదులు ఇచ్చినప్పుడు ఒకటి రెండు బస్సులు బస్టాండ్ లోకి వెళ్ళాయి అని ఇప్పుడు ఆ పరిస్థితి లేదని తమ వాదనలు వినిపించారు. తదనంతరం ఈ సమస్యపై కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నశెట్టి యుగంధర్ మాట్లాడుతూ దమ్మపేట బస్టాండ్ అభివృద్ధికి నిధులు కావాలంటే దాదాపు 90 లక్షల రూపాయలు సమకూర్చిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దృష్టికి పలుమార్లు ప్రజలు ఇట్టి సమస్యను తెలియజేశారు కానీ పర్మిషన్లనేవి మా పరిధిలో జరగలేదని ఆర్టీసీ సంస్థ మరియు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిరుపయోగంగా ఉన్న బస్టాండ్ లో పెట్రోల్ బంక్ నిర్మాణాలు చేపట్టే ఉద్దేశంతో దమ్మపేటలో జరిగింది అని, ప్రభుత్వంలో ఒక ఎమ్మెల్యేగా ఉన్న నేను ప్రభుత్వ నిర్ణయాలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకోలేనని కానీ దమ్మపేట బస్టాండ్ అభివృద్ధి తన బాధ్యతని అందులో భాగంగా పెట్రోల్ బంకు నిర్మాణానికి ముందే అసాంఘిక కార్యక్రమాలు బస్టాండ్ లో జరుగుతున్నాయని ప్రజలు ఇచ్చిన పిర్యాదుతో బస్టాండ్ కు రక్షణ కల్పించే ప్రహరీ గోడ నిర్మించారు అని తెలియజేశారు. గ్రామ పెద్దలు పగడాల రాంబాబు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో మేము చేయగలిగినవి మేము చేస్తున్నామని కానీ బస్టాండ్ లో కట్టిన పెట్రోల్ బంక్ ని మేము తొలగించలేమని తమ పరిధి కాదని ఆర్టీసీ సంస్థకే ఆ పూర్తి హక్కులు ఉంటాయని తెలియజేశారు. అప్పికుంట చెరువు నుండి వచ్చే వరద మోడల్ కాలనీ, గాయత్రి నగర్, అర్బన్ కాలనీ జంక్షన్ వద్ద రోడ్లను ముంచ కుండా కాలవ ను తీసి రాంజీకుంట ద్వారా కోమలచెరువు వెళ్లే విధంగా ఏర్పాటు చేయాలని గట్ల నాగరాజు కోరారు. ఈ గ్రామ సభలో వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, బత్తుల సాయి, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, ఉయ్యాల లక్ష్మీనారాయణ, పూనెం పోలమ్మ, బద్దె వెంకటలీల, పసుమర్తి కుసుమాంబ, చిన్నశెట్టి నాగలక్ష్మి ముక్తేశ్వరరావు, దాసరోజు సరిత రామారావు, గ్రామస్తులు అత్యం వెంకటేశ్వరరావు, చిన్నశెట్టి చిట్టిబాబు, పండూరి వీరబాబు, పసుమర్తి మురళి, పసుపులేటి కృష్ణారావు, రహీం, యార్లగడ్డ ఈశ్వరరావు, నల్లగట్ల సత్యంబాబు, గట్ల సర్వేశ్వరరావు, నాగరాజు, పిట్టల శ్రీనివాసరావు, ఎస్ కే వలీ, సుధా ప్రసాద్, గంగిశెట్టి వెంకన్న, ఆరేటి రాజు, అంగన్వాడి టీచర్లు, ఆశాలు, పత్రిక విలేకరులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు





తెలంగాణ పత్రిక, ఇల్లందు ఆర్సీ(అక్టోబర్2):

జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇల్లందు పట్టణంలో వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు, బీఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్, ఉద్యమనేత సిలివేరి సత్యనారాయణలు ముఖ్యఅతిథులుగా హాజరై ఇరునాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. మొదటగా ఇల్లందు పట్టణంలోని గాంధీచౌక్‌లో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి, అనంతరం ఎల్బీఎస్ నగర్‌లోని లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి వారు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సత్యం, అహింస అనే ఆయుధాలతో బ్రిటిష్ వారిపై పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన గొప్ప వీరుడు మహాత్మాగాంధీ అని కొనియాడారు. గాంధీ సిద్ధాంతాలను దృష్టిలో ఉంచుకొని నవభారత నిర్మాణానికి మనమందరం కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి లాంటి మహోన్నత నాయకుల జయంతి వేడుకలను జరుపుకోవడం మనందరి అదృష్టంగా భావించాలని, వారి ఆశయాలను సాధించేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుదర్శన రంగనాథ్, ఇల్లందు మండల మాజీ అధ్యక్షులు శీలం రమేష్, పట్టణ మాజీ ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ, మండల మాజీ ఉపాధ్యక్షులు దేరంగుల పోషం, ఇల్లెందు నియోజకవర్గ నాయకులు సువర్ణపాక సత్యనారాయణ, రాచపల్లి శ్రీనివాస్, సనారాజేష్, లలిత్ కుమార్ పాసి, వంగ సునీల్,రసూల్, ముత్తయ్య, బజారు సత్యనారాయణ, సోషల్ మీడియా నాయకులు మునుగంటి శివ, తెలంగాణ ఉద్యమకారులు రాంలాల్ పాసి, పట్టణ, మండల ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో సైబర్ కేటుగాళ్ల వల 6 నెలల్లో రూ.3 లక్షలు మాయం

కామారెడ్డి , అక్టోబర్ 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తక్కువ పెట్టుబడి, ఎక్కువ లాభం అంటూ సోషల్ మీడియా వేదికగా సైబర్ కేటుగాళ్లు రెచ్చిపోతున్నారు. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలో వరుస మోసాలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. మండలంలోని కాకుల గుట్ట తండాకు చెందిన ఓ యువకుడి ఖాతా నుంచి రూ.90 వేలు, ఎల్లంపేట గ్రామానికి చెందిన మరో యువకుడి ఖాతా నుంచి రూ.90 వేలు సైబర్ నేరగాళ్లు కాజేశారు. అత్యాశ చూపించి లింకులు పంపి డబ్బు కొట్టేయడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే పాల్వంచ మండలానికి చెందిన రైతుకు తక్కువ వడ్డీకి రూ.5 లక్షల లోన్ ఇప్పిస్తామని నమ్మించి రూ.లక్ష వసూలు చేసి మోసం చేశారు. గత ఆరు నెలల్లో ముగ్గురు బాధితుల నుంచి సుమారు రూ.3 లక్షలకు పైగా సైబర్ కేటుగాళ్లు దోచుకున్నట్లు తెలుస్తోంది. మాచారెడ్డి పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తెలియని లింకులు క్లిక్ చేయవద్దని, అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దని, సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు.

# మహాత్ముని జీవితం స్ఫూర్తిదాయకం

-భీమారం సర్పంచ్ ఉష్కమల్ల విజయలక్ష్మి పున్నం చంద్



అక్టోబర్ 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

భీమారం గ్రామపంచాయతీ కార్యాలయం లో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన భీమారం సర్పంచ్ ఉష్కమల్ల విజయలక్ష్మి పున్నశీ చంద్. అదేవిదంగా మహాత్ముడు జాతికిచ్చిన సందేశం గురించి మరియు ఆయన చేసిన దేశానికి చేసిన సేవలు గురించి కొనియాడారు. అనంతరం విబి రాంజీ గ్రామ సభ నిర్వహించి వీబీ రాంజీ స్కీమ్ గురించి గ్రామ ప్రజలకు వివరంగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పోడేటి రవి, గ్రామపంచాయతీ సెక్రటరీ పెద్దపెల్లి మల్లేష్, మాజీ జెడ్పిటిసి రాజకుమార్ నాయక్, ఉష్కమల్ల శ్రీనివాస్, గుండు తిరుపతి, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్స్, ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరి ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కొత్త సత్తిరెడ్డి, మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మోరపల్లి గ్రామంలో గాంధీ జయంతి వేడుకలు

జగిత్యాల, అక్టోబర్ 2 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల రూరల్ మండల్ మోరపల్లి గ్రామంలో గోనే కాపు రైతు సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు మరియు లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి రైతు సంఘం అధ్యక్షుడు లింగరెడ్డి పాల డైరీ అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి కోశాధికారి తిరుపతి రెడ్డి యూత్ నాయకులు అమరేందర్ రెడ్డి భీమ్ రెడ్డి జగన్ రాంరెడ్డి మోహన్ రెడ్డి తిరుపతిరెడ్డి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బెయిల్ కోసం అప్పులు

-వాటిని తీర్చేందుకు చోరీల బాట

-కామారెడ్డిజిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి, అక్టోబర్ 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



బెయిల్ కోసం చేసిన అప్పులు తీర్చేందుకు ఇద్దరు వ్యక్తులు చోరీలకు పాల్పడ్డారు. దీంతో పక్కా సమాచారంతో పోలీసులు ఆ ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎస్పీ రాజేష్ చంద్ర వెల్లడించారు. బాన్సువాడ పట్టణంలోని గౌలిగూడ కాలనీకి చెందిన చింతల భాస్కర్ ఇంట్లో సెప్టెంబర్ 27న బంగారు, వెండి ఆభరణాలు, నగదు చోరీకి గురయ్యాయి. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ కెమెరాలు, సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టారు. అక్టోబర్ 2న బొగ్గుగుడిసె చౌరస్తా సమీపంలో దొంగిలి ంచిన సొత్తును హైదరాబాద్లో విక్రయించేందుకు వెళ్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులను దండుగుల మైసయ్య అలియాస్ మణికంఠ (25), దండుగుల ఎల్లయ్య అలియాస్ రాజు (20)గా గుర్తించారు. వీరిద్దరూ బంధువులు. నిందితుడు మైసయ్య బాధితుడి ఇంటి పక్కనే ఉంటూ వారి రాకపోకలను గమనిస్తుండేవాడు. జూన్, జూలై నెలల్లో ఆరు చోరీ కేసుల్లో జైలుకు వెళ్లిన మైసయ్యకు బెయిల్ కోసం అతని భార్య అప్పులు చేసింది. ఆ అప్పులు తీర్చేందుకు వైన్స్ కు వెళ్లి మద్యం తాగిన తర్వాత ఇద్దరూ కలిసి చోరీకి పథకం వేసినట్లు విచారణలో తేలింది. వారి నుంచి రూ.56 లక్షల విలువైన 31.2 తులాల బంగారు ఆభరణాలు, మూడు కిలోల వెండి ఆభరణాలు, రూ.9,700 నగదు, హీరో హెచ్ఎఫ్ డీలక్స్ బైక్, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు మైసయ్యపై గతంలో బాన్సువాడలో 4, గాంధారిలో 2 కేసులు ఉన్నాయి.

## నమ్మించి పనికిరాని ప్లాట్లు అంటగట్టారు

**-ధరణి టౌన్ షిప్ బాధితుల ఆవేదన**



కామారెడ్డి, అక్టోబర్ 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ధరణి టౌన్ షిప్ పేరుతో నివాసయోగ్యం కాని స్థలాలను అధికారులు తమకు అంటగట్టారని కామారెడ్డికి చెందిన ప్లాట్లు కొనుగోలు చేసిన బాధితులు పేర్కొన్నారు. శుక్రవారం కామారెడ్డి లోని గెలాక్సీ ఫంక్షన్ హాలులో రాజీవ్ స్వగృహ ధరణి వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో తమ గోడును వెళ్లబోసుకున్నారు. నాలుగేళ్ల క్రితం 18 నెలల్లో అన్ని వసతులు కల్పిస్తామని, అభివృద్ధి చేసి ఇస్తామని నమ్మించి కలెక్టర్, అధికారులు తమతో ప్లాట్లు కొనుగోలు చేయించారని బాధితులు ఆరోపించారు. నివాస యోగ్యానికి పనికిరాని స్థలాలను తమకు నమ్మించి అంటగట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. 500 ప్లాట్లలో 330 ప్లాట్లు కొనుగోలు చేసామని తెలిపారు. నాలుగేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు టౌన్ షిప్లో కనీస వసతులు కల్పించలేదని, డ్రైనేజీ, విద్యుత్, తాగునీరు, రోడ్లు వేయలేదని వెల్లడించారు. ప్లాట్ల కొనుగోలు కోసం తాము రూ.లక్షల బ్యాంకుల్లో రుణాలు తీసుకున్నామని, ప్రతి నెలా ఈఎంఐలు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. టౌన్ షిప్లో మౌలిక వసతుల కల్పన కోసం అధికారులు గతంలో రూ.9 కోట్లతో ప్రతిపాదనలు పంపినప్పటికి వసతుల కల్పనకు నిధులు సరిపోవని రూ.12 కోట్లతో ప్రతిపాదనలు పంపినా ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాలేదని తెలిపారు. తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ను, ప్రభుత్వాన్ని ఎన్నిసార్లు వేడుకున్నా పట్టించుకోవడం లేదని, తక్షణమే తమ సమస్యలను పరిష్కరించాలని లబ్ధిదారులు కోరారు.

## గాంధీ జయంతి వేడుకలు ఘనంగా



జుక్కల్ ఆర్సీ / (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 02

నిజాంసాగర్ మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రెడ్డి శెట్టి రామ్మోహన్ ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ అహింస, సత్యాగ్రహం, దేశ సేవా సిద్ధాంతాలను స్మరించుకున్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యతను పెంపొందించేందుకు గాంధీజీ చూపిన మార్గం ఆదర్శనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆయుధాల చోరీ కేసులో సంచలన మలుపులు

ఆర్థిక ఇబ్బందులు, సర్వీస్‌కు సంబంధించిన అసంతృప్తితోనే చోరీకి పథకం వేసినట్లు విచారణలో వెల్లడైనట్లు సమాచారం. సహచరుల సహకారంతో రెక్కీ, సీసీ కెమెరాల నిర్వీర్యం, జవాన్లను డైవర్ట్ చేయడం ఆపై ఆయుధాలను తరలించడం వరకు పక్కా స్కెచ్ వేసినట్లు పోలీసులు చెబుతున్నారు. ఇక చోరీ చేసిన ఆయుధాలను కోల్‌కతాకు చెందిన బీర్బల్ షా ద్వారా ఆయుధ డీలర్ అవల్‌దెయ్ అలియాస్ ఓబీకి విక్రయించేందుకు ప్రయత్నించినట్లు తేలింది. ఈ అక్రమ ఆయుధాల నెట్‌వర్క్‌కు సంబంధించి బంగ్లాదేశ్ నుంచి వచ్చే వ్యక్తులు, రోహింగ్యాలతో సంబంధాలున్నాయా అనే కోణంలోనూ దర్యాప్తు సాగుతోంది.

**మూడేళ్ల సర్వీస్‌కు అవకాశం**

2009లో భారత ఆర్మీలో చేరిన సమయంలోనే ఆయుధాలు, మందుగుండు సామాగ్రిపై శిక్షణ పొంది నట్లు పోలీసులు చెబుతున్నారు. ఏ కంటోన్మెంట్‌లో విధులు నిర్వహించినా ఆయుధాగారం బాధ్యతలు చూసి నట్లు సమాచారం. విధుల్లో నిర్లక్ష్యం కారణంగా పలుమార్లు ఉన్నతాధికారుల నుంచి క్రమశిక్షణ చర్యలు ఎదుర్కొన్నట్లు విచారణ లో వెల్లడైంది. 16 ఏళ్ల ఆర్మీ సర్వీస్ పూర్తైన తర్వాత మరో మూడేళ్ల సర్వీస్‌కు అవకాశం ఉన్నప్పటికీ పొడిగించకపోవడంతో మల్లేశ్?లో అసంతృప్తి పెరిగినట్లు పోలీసులు చెబుతున్నారు. 2022లో కలకత్తా బ్యారక్‌పూర్ కంటోన్మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న సమయంలో ఓ ఉన్నతాధికారితో దురుసుగా వ్యవహరించినట్లు కూడా విచారణలో తేలినట్లు సమాచారం. అదే సమయంలో యూనిట్ సమీపంలో చెరుకు రసం దుకాణదారుడు బీర్బల్ షాతో మల్లేశ్‌కు పరిచయం ఏర్పడింది. బీర్బల్ షా దేశంలో అక్రమంగా తుపాకులు సేకరించి విక్రయించే అవల్‌దెయ్‌ను మల్లేశ్‌కు పరిచయం చేశా డు. ఓబీ స్మగ్లరా కాదా అని తెలుసుకునేందుకు రూ.10 వేలకు ఓ తుపాకీ కొనుగోలు చేసిన మల్లేశ్, దానితో అమాయకులను బెదిరించి దారి దోపిడీ చేయాలని ప్రయత్నించినట్లు సమాచారం. కోల్‌కతాలో అది సాధ్యం కాకపోవడంతో దానిని ఉపయోగించకుండా స్వగ్రామంలో దాచినట్లు పోలీసులు వెల్లడించారు.

**ఆర్థిక ఒత్తిడి పెరగడంతో ఆయుధాల చోరీకి ప్లాన్**

కొంతకాలం సస్పెన్షన్‌లో ఉన్న మల్లేశ్? 2023లో మళ్లీ బ్యారక్‌పూర్‌లో విధుల్లో చేరాడు. ఆ తర్వాత 2025 జూన్‌లో బొల్లారంలోని మద్రాస్ రెజిమెంట్‌కు బదిలీ అయ్యాడు. భార్య, పిల్లలతో కలిసి యాప్రాల్‌లో అద్దె ఇంట్లో నివసించాడు. ఇదే సమయంలో నాగర్‌కర్నూల్ టౌన్ శ్రీపురం వద్ద 2022లో తనకు ఉన్న ఖాళీ స్థలంలో ఇంటి నిర్మాణం ప్రారంభించాడు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ వస్తాయన్న ఆలోచనతో అప్పులు చేసి ఇంటి నిర్మాణం చేపట్టినట్లు సమాచారం. ఆ తర్వాత నాగర్‌కర్నూల్ ప్రాంతంలో సుమారు రూ.8 లక్షల విలువైన ప్లాట్ కొనుగోలు చేశాడు. ఇంటి నిర్మాణం, ప్లాట్ కొనుగోలు వల్ల ఆర్థిక ఒత్తిడి పెరగడంతో దాని నుంచి బయటపడేందుకు ఆర్మీ ఆయుధాల చోరీకి పథకం వేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

**2025లో ప్లాన్ చేసి, 2026లో అమలు**

తన చిన్ననాటి స్నేహితులైన నిరంజన్, మల్లికార్జున్‌తో కలిసి మొదట్లో చోరీకి ప్లాన్ చేశాడు.



బ్యాంకులు, బంగారు దుకాణాల్లో దొంగతనాలకు సంబంధించిన వెబ్‌సిరీస్‌లు, వీడియోలు చూసి వాటిని స్నేహితులకు పంపినట్లు విచారణలో వెల్లడైంది. ఆ ప్రేరణతో ఆర్మీ ఆయుధాలు దొంగిలించాలనే ఆలోచనకు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. 2025లోనే ప్లాన్ చేసినా నిరంజన్, మల్లికార్జున్ అంగీకరించకపోవడంతో వ్యూహం మార్చుకున్నాడు. 2026 జులైలో మద్రాస్ రెజిమెంట్ 20వ బెటాలియన్‌లో పలుమార్లు రెక్కీ నిర్వహించి అక్కడ పనిచేస్తున్న శేషులు, తన బ్యాచ్‌మేట్ ప్రవీణ్ సహకారం తీసుకున్నాడు

**మూడేళ్ల సర్వీస్‌కు అవకాశం**

2009లో భారత ఆర్మీలో చేరిన సమయంలోనే ఆయుధాలు, మందుగుండు సామాగ్రిపై శిక్షణ పొందినట్లు పోలీసులు చెబుతున్నారు. ఏ కంటోన్మెంట్‌లో విధులు నిర్వహించినా ఆయుధాగారం బాధ్యతలు చూసినట్లు సమాచారం. విధుల్లో నిర్లక్ష్యం కారణంగా పలుమార్లు ఉన్నతాధికారుల నుంచి క్రమశిక్షణ చర్యలు ఎదుర్కొన్నట్లు విచారణలో వెల్లడైంది. 16 ఏళ్ల ఆర్మీ సర్వీస్ పూర్తైన తర్వాత మరో మూడేళ్ల సర్వీస్‌కు అవకాశం ఉన్నప్పటికీ పొడిగించకపోవడంతో మల్లేశ్?లో అసంతృప్తి పెరిగినట్లు పోలీసులు చెబుతున్నారు. 2022లో కలకత్తా బ్యారక్‌పూర్ కంటోన్మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న సమయంలో ఓ ఉన్నతాధికారితో దురుసుగా వ్యవహరించినట్లు కూడా విచారణలో తేలినట్లు సమాచారం. అదే సమయంలో యూనిట్ సమీపంలో చెరుకు రసం దుకాణదారుడు బీర్బల్ షాతో మల్లేశ్?కు పరిచయం ఏర్పడింది. బీర్బల్ షా దేశంలో అక్రమంగా తుపాకులు సేకరించి విక్రయించే అవల్‌దెయ్‌ను మల్లేశ్‌కు పరిచయం చేశాడు. ఓబీ స్మగ్లరా కాదా అని తెలుసుకునేందుకు రూ.10 వేలకు ఓ తుపాకీ కొనుగోలు చేసిన మల్లేశ్?, దానితో అమాయకులను బెదిరించి దారి దోపిడీ చేయాలని ప్రయత్నించినట్లు సమాచారం. కోల్‌కతాలో అది సాధ్యం కాకపోవడంతో దానిని ఉపయోగించకుండా స్వగ్రామంలో దాచినట్లు పోలీసులు వెల్లడించారు.

**ఆర్థిక ఒత్తిడి పెరగడంతో ఆయుధాల చోరీకి ప్లాన్**

కొంతకాలం సస్పెన్షన్‌లో ఉన్న మల్లేశ్? 2023లో మళ్లీ బ్యారక్‌పూర్‌లో విధుల్లో చేరాడు. ఆ తర్వాత 2025 జూన్‌లో బొల్లారంలోని మద్రాస్ రెజిమెంట్‌కు బదిలీ అయ్యాడు. భార్య, పిల్లలతో కలిసి యాప్రాల్‌లో అద్దె ఇంట్లో నివసించాడు. ఇదే సమయంలో నాగర్‌కర్నూల్ టౌన్ శ్రీపురం వద్ద 2022లో తనకు ఉన్న ఖాళీ స్థలంలో ఇంటి నిర్మాణం ప్రారంభించాడు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ వస్తాయన్న ఆలోచనతో అప్పులు చేసి ఇంటి నిర్మాణం చేపట్టినట్లు సమాచారం. ఆ తర్వాత నాగర్‌కర్నూల్ ప్రాంతంలో సుమారు రూ.8 లక్షల విలువైన ప్లాట్ కొనుగోలు చేశాడు. ఇంటి నిర్మాణం, ప్లాట్ కొనుగోలు వల్ల ఆర్థిక ఒత్తిడి పెరగడంతో దాని నుంచి బయటపడేందుకు ఆర్మీ ఆయుధాల చోరీకి పథకం వేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

**2025లో ప్లాన్ చేసి, 2026లో అమలు**

తన చిన్ననాటి స్నేహితులైన నిరంజన్, మల్లికార్జున్‌తో కలిసి మొదట్లో చోరీకి ప్లాన్ చేశాడు. బ్యాంకులు, బంగారు దుకాణాల్లో దొంగతనాలకు సంబంధించిన వెబ్‌సిరీస్‌లు, వీడియోలు చూసి వాటిని స్నేహితులకు పంపినట్లు విచారణలో వెల్లడైంది. ఆ ప్రేరణతో ఆర్మీ ఆయుధాలు దొంగిలించాలనే ఆలోచనకు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. 2025లోనే ప్లాన్ చేసినా నిరంజన్, మల్లికార్జున్ అంగీకరించకపోవడంతో వ్యూహం మార్చుకున్నాడు. 2026 జులైలో మద్రాస్ రెజిమెంట్ 20వ బెటాలియన్‌లో పలుమార్లు రెక్కీ నిర్వహించి అక్కడ పనిచేస్తున్న శేషులు, తన బ్యాచ్‌మేట్ ప్రవీణ్ సహకారం తీసుకున్నాడు

**ఆయుధాలను ఓబీకి సరఫరా చేసేందుకు ఒప్పందం**

ఆ తర్వాత మల్లేశ్? మళ్లీ కోల్‌కతాలో బీర్బల్ షాను సంప్రదించినట్లు పోలీసులు ఆధారాలు సేకరించారు. బీర్బల్ షా ద్వారా అవల్?దెయ్ అలియాస్ ఓబీకి చోరీ చేసిన ఆయుధాలు సరఫరా చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. నాలుగు ఏకే-47లకు రూ.5 లక్షలు, పిస్టళ్లకు రూ.3 లక్షలు ఇవ్వాలని బీర్బల్ షా కోరినట్లు తెలుస్తోంది. అయితే చోరీ చేసిన మొత్తం ఆయుధాల్లో ఎన్ని విక్రయించారు? ఎవరికి చేరాయి అన్నదానిపై ఇంకా పూర్తి స్పష్టత రావాల్సి ఉంది.

**ఆరు ప్రత్యేక బృందాలతో గాలింపు**

ఈ కేసులో బీర్బల్ షా, అవల్?దెయ్ కోసం పోలీసులు ఆరు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. బీర్బల్ షా బంగ్లాదేశ్ నుంచి కోల్‌కతాకు వచ్చి అక్కడ నివసిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. దేశవ్యాప్తంగా బీర్బల్ షా, ఓబీకి అక్రమ ఆయుధాల నెట్‌వర్క్ ఉందా? అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. బీర్బల్ షాకు ఉగ్రవాద కార్యకలాపాలతో సంబంధాలు ఉన్నాయా? అలాగే రోహింగ్యాలతో ఏమైనా సంబంధాలు ఉన్నాయా అనే కోణంలోనూ పోలీసులు మల్లేశ్? నుంచి సమాచారం సేకరించినట్లు తెలుస్తోంది.

**బీర్బల్ షా, ఓబీ పట్టుబడితే కీలక విషయాలు వెలుగులోకి**

ఇదిలా ఉంటే 2007లోనే ఆమ్రాబాద్, అచ్చంపేట ప్రాంతాల్లో ఇళ్ల దొంగతనాల కేసుల్లో మల్లేశ్ నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. 2009లో ఆర్మీలో చేరిన సమయంలో ఆ పాత కేసుల విషయం ఆర్మీ అధికారుల దృష్టికి రాకుండా చూసుకున్నట్లు సమాచారం. ఇక ఆగస్టు 29న మల్లేశ్‌కు బీర్బల్ షా ఫోన్ చేసి ఆయుధాల డెలివరీ ఆలస్యం కావడంపై ప్రశ్నించినట్లు పోలీసులు గుర్తించారు. బీర్బల్ షా, ఓబీ పట్టుబడితే ఈ ఆయుధాల చోరీ వెనుక ఉన్న నెట్‌వర్క్‌పై మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. అపహరణకు ఆర్నెల్ల ముందే ప్రణాళిక - మద్రాస్ రెజిమెంట్‌లో చోరీ కేసులో విస్తుపోయే నిజాలు ఆర్మీ ఆయుధాల చోరీ కేసు - నిందితుడి వద్ద మరో 810 బుల్లెట్లు

# తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త అధ్యాయం భవిష్యత్తు అంతా సిరిసిల్లదే... ముఖ్యమంత్రి పీఠం వైపు చూడాలని కోరుకుంటున్న తెలంగాణ ప్రజలు మరియు విశ్లేషకులు సైతం..!

తెలంగాణ పత్రిక విశ్లేషణాత్మకమైన స్పెషల్ స్టోరీ

ఇప్పటికే 15 సంవత్సరాల పాలనలో సుదీర్ఘంగా 50 సంవత్సరాల అభివృద్ధి చెందింది. రాష్ట్ర రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. అధికారం, పాలన, వ్యూహం ఏదైనా ఇప్పుడు తెలంగాణ రాజకీయ మూలాలు సిరిసిల్ల వైపే చూడబోతున్నాయి. ఒకప్పుడు కష్టాలకు, కన్నీళ్లకు చిరునామాగా ఉన్న ఈ నేల, రేపు రాష్ట్రాన్ని శాసించే స్థాయికి ఎదగబోతోంది. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యంత కీలకమైన నియోజకవర్గంగా సిరిసిల్ల మారబోతుందా అంటే పొలిటికల్ వర్గాల నుంచి అవుననే సమాధానాలే వస్తున్నాయి. రాబోయే కాలంలో సిరిసిల్ల నుంచి ఒక దార్శనికత కలిగిన అత్యంత మేధావి, సుదీర్ఘ రాజకీయ జీవితం ఉన్న యువ నాయకుడు అత్యున్నత ముఖ్యమంత్రి పీఠం వైపు చూడాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారు. రాబోయే రోజుల్లో సిరిసిల్ల కేంద్రంగా రాజకీయ సమీకరణాలు మారబోతున్నాయా అంటే విశ్లేషకులు కూడా స్పష్టంగా అవుననే విశ్లేషిస్తున్నారు. ఈ యువనాయకున్ని కోరుకుంటున్న తెలంగాణ ప్రజలు క్రమంగా తమ ఆకాంక్షలను బహిరంగంగానే వెల్లడిస్తున్నారు. రాష్ట్ర రాజకీయాలను శాసించే, అత్యంత ప్రాధాన్యత కలిగిన నియోజకవర్గంగా సిరిసిల్ల ఎదగబోతుందనడంలో ఎలాంటి సందేహం లేదని సీనియర్ రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే కాకుండా మొత్తం తెలంగాణ వ్యాప్తంగా సిరిసిల్లకు ఒక ప్రాధాన్యం ఏర్పడబోతోంది. పవర్ లూమ్ యంత్రాల హోరుతో మార్మోగే ఈ నేల, శ్రమకు, పట్టుదలకు నిదర్శనం. అలాంటి కార్మిక ప్రాంతం నుంచి రూపుదిద్దుకున్న సుదీర్ఘ రాజకీయ జీవితం ఉన్న యువ నాయకుడు కేవలం స్థానిక సమస్యలకే పరిమితం కాకుండా, ఇప్పటికే రాష్ట్ర రాజకీయాలను నడిపించగల సమర్థ నాయకుడిగా తన ముద్ర వేసుకున్నారు. ఈ యువనాయకున్ని కోరుకుంటున్న తెలంగాణ ప్రజల పూర్తి మద్దతుతో ఆయన ముందడుగు వేస్తున్నారు. ఆధునిక పరిజ్ఞానంపై పట్టు, పాలనలో సంస్కరణలు తీసుకురాగల సత్తా ఉన్న విజనరీ నాయకుడు ప్రాతినిధ్యం వహించడం ద్వారా సిరిసిల్ల మునుపెన్నడూ లేని ఎత్తుకు ఎదగబోతోంది. తెలంగాణ భవిష్యత్తును సరికొత్తగా నిర్మించగల మేధస్సు, విజన్ ఉన్న యువ నాయకత్వానికి సిరిసిల్ల కేంద్రబిందువు కాబోతోంది. పరిశ్రమలను ఆకర్షించడం, మౌలిక వసతులను కల్పించడం, రాష్ట్ర స్థాయిలో నిర్ణయాత్మక పాత్ర పోషించడంలో ఈ నాయకుడు చూపించిన చొరవ ఎంతో మంది దృష్టిని ఆకర్షించింది. రాజకీయ అనుభవం, ప్రజాకర్షణ, దూరదృష్టి కలగలిసిన ఇటువంటి నేత నాయకత్వంలోనే రాష్ట్ర ప్రగతి ముందడుగు వేస్తుందని భావిస్తున్నారు. అందుకే ఈ యువనాయకున్ని కోరుకుంటున్న తెలంగాణ ప్రజలు ఆయన భావి రాష్ట్ర పాలనా బాధ్యతలు చేపట్టాలని బలంగా ఆకాంక్షిస్తున్నారు. సిరిసిల్ల అంటే కేవలం ఒక అసెంబ్లీ నియోజకవర్గం మాత్రమే కాదు, అదొక రాజకీయ బ్రాండ్‌గా మారబోతోంది. సిరిసిల్ల మోడల్ అభివృద్ధి నేడు రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన చర్చనీయాంశంగా మారబోతోంది. రాబోయే ఎన్నికల రాజకీయాల్లో, అధికార సమీకరణాలలో సిరిసిల్ల ప్రాతినిధ్యం అత్యంత కీలకం కానుంది. సుదీర్ఘ రాజకీయ జీవితం ఉన్న యువ నాయకుడు, ఇప్పటికే రాష్ట్ర రాజకీయాలను నడిపించగల సమర్థ నాయకుడు రాష్ట్రాన్ని ముందుకు



నడిపించేలా అడుగులు పడుతున్నాయి. ఈ యువనాయకున్ని కోరుకుంటున్న తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, సిరిసిల్ల త్వరలోనే రాష్ట్రంలోనే అత్యంత కీలకమైన 'సీఎం నియోజకవర్గం'గా మారి తెలంగాణ సమగ్ర వికాసానికి ప్రధాన కేంద్రబిందువుగా ఎదగబోతోంది.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమాలే శరణ్యం








## టీ పీ టీ ఎఫ్ నంగునూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన పొన్నమల్ల హరికృష్ణ, నాగయ్య

-టీపీటీఎఫ్ నంగునూరు మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

నంగునూరు, అక్టోబర్ 2(తెలంగాణ పత్రిక):

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమాలే శరణ్యమని టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గాడిపల్లి తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. సిద్ధిపేటలోని టీపీటీఎఫ్ జిల్లా కార్యాలయం ఉపాధ్యాయ భవన్‌లో శుక్రవారం నంగునూరు మండల శాఖ సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షుడు పొనమల్ల హరికృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నంగునూరు మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పొనమల్ల హరికృష్ణ, ప్రధాన కార్యదర్శిగా పొట్లచెరువు నాగయ్య ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా వై.రాజిరెడ్డి, సరోజ, జి. శ్రీనివాస్ ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిలర్లుగా ఎస్.కనకయ్య, అంబిక, పీరెళ్ల రాజు, కోరమైన రవి ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గాడిపల్లి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో టిపిటిఎఫ్ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించి 41 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ పత్రిక సంపాదక వర్గ సభ్యుడు ఎస్.కనకయ్య మాట్లాడుతూ విశ్రాంత ఉపాధ్యాయులకు రావాల్సిన ప్రయోజనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిట్యాల విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ కామన్ స్కూల్ విధానాన్ని కొనసాగించాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల ఉపాధ్యాయుల బదిలీలను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు పేస్కేల్ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా పొనమల్ల సత్యకృష్ణ, ఎన్నికల పరిశీలకులుగా జి.జానకి రాములు వ్యవహరించారు. టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, రాజిరెడ్డి, పీరెళ్ల రాజు, విశ్రాంత ఉపాధ్యాయులు పొనమల్ల రాములు, కైరంకొండ తిరుపతి, అంబిక, శివాజీ, అశోక్ తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను ఉపాధ్యాయులు, నాయకులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# కొత్త బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుట్టాలి

-గ్రామసభలో ప్రజాప్రతినిధులు, గ్రామస్థుల డిమాండ్

కామారెడ్డి, అక్టోబర్ 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బీబీపేట మండలంలోని చందుపట్ల గ్రామంలో గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన గ్రామసభలో గ్రామ అభివృద్ధి అంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గత ఏడాది బ్రిడ్జి దెబ్బతినడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దాని స్థానంలో కొత్త బ్రిడ్జిని నిర్మించాలని అన్ని పార్టీలకు చెందిన సభ్యులు, గ్రామస్థులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా కొత్త బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని, అవసరమైన సహకారం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ భర్త కొరివి నర్సింహులు మాట్లాడుతూ చిన్నచిన్న పనులకు పరిమితం కాకుండా, దీర్ఘకాలం ఉపయోగపడే విధంగా శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. గ్రామంలో బ్రిడ్జి సమస్యతో పాటు ఇతర సమస్యలను కూడా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామానికి జరిగిన అభివృద్ధి పనులపై కూడా ప్రజలు ప్రశ్నలు లేవనెత్తారని తెలిపారు. గ్రామసభలో అభివృద్ధి పనులపై కొంతసేపు వాడివేడిగా చర్చ జరిగినట్లు గ్రామస్థులు తెలిపారు. ఏ పని చేపట్టినా కేవలం తీర్మానాలకే పరిమితం కాకుండా, ఆ పనులను ఆచరణలో చూపించాలని ప్రజాప్రతినిధులను కోరారు. కొరివి నర్సింహులు మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు అందకపోతే గ్రామస్థులంతా కలిసి అవసరమైన సహకారం అందించి, సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైతే గ్రామస్థుల సహకారంతో డీసీఎంలలో వెళ్లి ప్రభుత్వ దృష్టికి సమస్యను తీసుకెళ్లాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చందుపట్ల ప్రశాంత్, మాజీ సర్పంచ్ భూమ గౌడ్, తాజా సర్పంచ్ సత్యనారాయణ, ఉమ్మడి సర్పంచ్ గాడ్లింగం సుతార్ రమేష్, మాజీ ఎంపీటీసీ కొరివి నీరజ భర్త నర్సింహులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

రాయికల్ అక్టోబర్ 2 (తెలంగాణ పత్రిక ):





జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాయికల్ పట్టణంలో ని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసం రాజేందర్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ అహింస, సత్యం, శాంతి, సత్యాగ్రహం వంటి సిద్ధాంతాలను దేశ ప్రజలకు అందించారని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరంలో ఆయన చేసిన త్యాగాలు, ప్రజలను ఏకం చేసిన విధానం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. గాంధీజీ ఆశయాలైన సత్యం, అహింస, సామాజిక సమానత్వం, సోదరభావం, పేదల సంక్షేమం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని నాయకులు పిలుపునిచ్చారు. దేశ సమగ్రత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం గాంధీజీ చూపిన మార్గంలో నడవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్,కో ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్, సూదవేణి మురళి, ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్,జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బొద్దుల శివ కుమార్ , మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి - అచ్యుత్ రావు, నాయకులు గన్నే రాజారెడ్డి, కొత్తపెల్లి గోపాల్ ,బాపురపు నర్సయ్య, పిప్పోజి మహేందర్ బాబు ,గట్టి పెల్లి నరేష్ కుమార్ ,కటకం రాజేశం ,ఆడెపు లక్ష్మి నారాయణ , కొట్టురి రవీందర్ ,కసావేని రాజేష్ మరియు స్థానిక ప్రజలు పాల్గొని మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించారు.

# విడిసి ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు





నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 02 (తెలంగాణ పత్రిక)

నిర్మల్ జిల్లా దిలవర్ పూర్ మండల్ కాల్వ గ్రామంలో విడిసి ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో విడిసి చైర్మన్ మాట్లాడుతూ 157 జయంతిని పురస్కరించుకొని భారతదేశంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం అనగా 2026 అక్టోబర్ 02న గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి జయంతిని నిర్వహించారు జాతిపిత మహాత్మా గాంధీ జన్మదినం అక్టోబర్ 02.1869 నాడు జాతిపిత మహాత్మా గాంధీ జన్మదినం అయినందున ఈరోజు జాతీయ పండుగగా ప్రభుత్వం ప్రకటించింది అదేవిధంగా ఐక్యరాజ్యసమితి అహింస దినోత్సవంగా కూడా ఆమోదించిందని తెలిపారు వీడీసీ క్యాషియర్ లక్ష్మణ్ చింతపండు నరసయ్య బిజెపి దిలావర్పూర్ మండల్ ప్రెసిడెంట్ ఆఇండ్ల నర్సారెడ్డి తోకల నవీన్ దమ్మ మహేష్ చిట్టి గౌడ్ నవీన్ మోహన్ నరేందర్ సుదర్శన్ గట్టు సామి పీ నరసయ్య నిర్మల నాగరాజ్ పాకల రాజు గొల్ల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

-ఐడీఓసీలో నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ -02, తెలంగాణ పత్రిక.

మహాత్మాగాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ముందుగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ జ్యోతి ప్రజ్వలన చేసి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ సేవలను కొనియాడారు. ఆ మహనీయుడి బాటలో ముందుకు సాగాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, మైనింగ్ ఏడీ క్రాంతి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బీబీపేటలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



కామారెడ్డి ,అక్టోబర్ 2, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాబీబీపేట మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి 157 వ జయంతి వేడుకల ను స్థానిక వాసవి క్లబ్ ప్రతినిధులు శుక్రవారం జరుపుకున్నారు వాసవి క్లబ్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో వాసవి క్లబ్ , ఆర్యవైశ్య సంఘం కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు అని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కార్యదర్శి భాశెట్టి నాగేశ్వర్ తెలిపారు.

# గ్రామాల అభివృద్ధి కోసమే గ్రామ సభలు



ముధోల్:02అక్టోబర్(తెలంగాణ పత్రిక)

గ్రామాల అభివృద్ధి కోసమే గ్రామసభలు మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలో గ్రామసభలు శుక్రవారం కొనసాగాయి.మండల కేంద్రమైన ముధోల్ లో బుధ వారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభను సర్పంచ్ షబానా ఏజాజోద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రా మసభలో గ్రామపంచాయతీ ఈవో అన్వర్ అలీ మాట్లాడుతూ 2025- 26 సంవత్సరంలో జరగబోయే పారిశుద్ధ పనులు, గ్రామ అభివృద్ధి గురించి తెలియజేశారు. ముఖ్యంగా ఈయేడు ఎల్ నినో ప్రభావంతో వర్షాలు లేకపోవడంతో వీబీజీ రాంజీ కింద చేపడుతున్న ఉపాధి పనులను చేసుకోవాలన్నారు. ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతను నిర్మించుకునే విధంగా చూడాలన్నారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి లో జరిగే పనులపై అధికారులు, నాయకులు, గ్రామస్తులు చర్చించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్
GENERAL NEWS

# ట్రస్మా రాయికల్ మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

-ప్రైవేట్ పాఠశాలల అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి...
-ట్రస్మా జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు...

రాయికల్ అక్టోబర్ 2 (తెలంగాణ పత్రిక ):

తెలంగాణ ప్రభుత్వ ఆమోదిత ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం ట్రస్మా రాయికల్ మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. శుక్రవారం రాయికల్ పట్టణంలోని ఆర్.ఆర్. గార్డెన్స్‌లో నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా బాలె శేఖర్, గౌరవ సలహాదారుగా మచ్చ గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా జూపల్లి వేణుగోపాలరావు, కోశాధికారిగా దేశవేని జనార్ధన్, ఉపాధ్యక్షులుగా కైరం సత్యం గౌడ్, సంయుక్త కార్యదర్శిగా మిట్టపల్లి మహేష్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా అత్తినేని శంకర్, ఇసాక్ అబ్రహం, సత్యనారాయణ, తిరుపతి, ఆఫీస్, సాదిక్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ప్రక్రియను ట్రస్మా జగిత్యాల జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు, ప్రధాన కార్యదర్శి మహదేవ్, గౌరవ అధ్యక్షులు బోగ రవి ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల రాజేష్, జగిత్యాల పట్టణ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, కోశాధికారి రవీందర్ రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో సజావుగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలని, మండల వారీగా ఏ సమస్యలున్న పరిష్కరించడానికి ముందుంటామన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ట్రస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, రాష్ట్ర అధ్యక్షులు యాదగిరితో పాటు పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు.

# బిజెపి ఆఫీస్ లో ఘనంగా మహాత్మగాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రీ ల జయంతి వేడుకలు



మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 02:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణం లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాదినేని శ్రీనివాసరావు అధ్యక్షతన వన్ టౌన్ బీజేపీ అధ్యక్షుడు బంటుగిరి ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ లాల్ బహుదూర్ శాస్త్రి ఈ దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ, వారి మార్గంలో ఈ దేశ పౌరులందరూ నడుస్తూ వారు కలలు కన్న ఆశయాల సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బంటు సైదులు బిజెపి జిల్లా కార్యదర్శి చిల్లంచర్ల అభి, మున్సిపల్ కౌన్సిలర్ వెలుగు ఇందిరా నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యుడు చిలుకూరి వెంకటేశ్వర్లు, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు గోనె కవితరెడ్డి, ఓబిసి పట్టణ ఉపాధ్యక్షుడు వెలిజాల కొండలు తదితరులు పాల్గొన్నారు.

# ఓదెల ప్రెస్ క్లబ్ లో మహాత్మా గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



తెలంగాణ పత్రిక/ ఓదెల (అక్టోబర్ 2 )

ఓదెల ప్రెస్ ప్రెస్ భవన్లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పని సుదర్శన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇద్దరి మహానీయుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పని సుదర్శన్ ముదిరాజ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఇరువురి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పని సుదర్శన్ ముదిరాజ్ కార్యదర్శి మారం తిరుపతి రెడ్డి ఉపాధ్యక్షులు సెరుకు శంకర్ ప్రెస్ క్లబ్ సలహాదారుడు ఇరుకుల వీరేశం పాత్రికేయులు సల్పాల ప్రశాంత్ . రవీంద్ర చారి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక--కర్షక పోరాటాల స్ఫూర్తితో రైతు మహాసభలను విజయవంతం చేయాలి

-మిర్యాలగూడలో కార్మికులతో సమావేశంలో
ఏఐకేఎస్ కేంద్ర కమిటీ సభ్యులు జూలకంటి




మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 2:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ: వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల పురిటిగడ్డ నల్లగొండ జిల్లాలో నవంబర్ 15 నుంచి 18వ తేదీ వరకు జరగనున్న అఖిల భారత 36వ రైతు మహాసభలను విజయవంతం చేయడానికి కార్మికులు, కర్షకులు, ప్రజలు సమష్టిగా కృషి చేయాలని ఏఐకేఎస్ కేంద్ర కమిటీ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. మహాసభల విజయవంతం కోసం మిర్యాలగూడలో కార్మికులతో నిర్వహించిన సమావేశంలో జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం దేశ రైతాంగ ఉద్యమ చరిత్రలో ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ఉందన్నారు. నల్లగొండ గడ్డ అనేక రైతాంగ పోరాటాలకు స్ఫూర్తినిచ్చిందని, అదే పోరాట స్ఫూర్తితో ప్రస్తుత రైతాంగ సమస్యలపై ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశంలో రైతులు, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించడంతో పాటు, రైతాంగ ఉద్యమ భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయాలు తీసుకునేందుకు అఖిల భారత రైతు మహాసభలు వేదికగా నిలుస్తాయని తెలిపారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం కార్మిక--కర్షక ఐక్యతను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల సమస్యలు కేవలం రైతులకే పరిమితమైనవి కాదని, వ్యవసాయంపై ఆధారపడిన కోట్లాది మంది ప్రజల జీవనంతో ముడిపడి ఉన్నాయని పేర్కొన్నారు. రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, ప్రజాసంఘాలు ఐక్యంగా ముందుకు సాగితేనే ప్రజా సమస్యల పరిష్కారానికి బలమైన ఉద్యమాలను నిర్మించగలమన్నారు. నల్లగొండలో జరుగుతున్న ఈ జాతీయ మహాసభలకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి రైతు నాయకులు, ప్రతినిధులు హాజరుకానున్న నేపథ్యంలో మహాసభల విజయవంతానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని జూల కంటి రంగారెడ్డి కోరారు. మహాసభల ప్రచారాన్ని గ్రామగ్రామాన, కార్మిక ప్రాంతాల్లో విస్తృతంగా నిర్వహించాలని, కార్మికులు పెద్ద సంఖ్యలో భాగస్వా ములు కావాలని పిలుపునిచ్చారు. మహాసభల విజయవంతం కోసం విరాళాలు, ప్రచారం, ఇతర కార్యక్రమాల్లో కార్మికులు మరియు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రవి నాయక్, రైల్వే హమాలి యూనియన్ నాయకులు నంద్యాల వేణుధర్ రెడ్డి, బధ్యానాయక్ ధనావత్ భాగ్య నాయక్, బాణావతి రెడ్య నాయక్,అజమీరా హుష్యా, బాలు,తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల చోరీ కేసులో 24 గంటల్లో నిందితుడి అరెస్ట్

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 02)

ఆమనగల్లు మండల కేంద్రంలో పోలీసులు 24 గంటల్లో అరెస్ట్ చేశారు. సాంకేతిక ఆధారాలు, క్లూస్ టీమ్, ఫింగర్‌ప్రింట్ విభాగం సహకారంతో నిందితుడిని గుర్తించిన పోలీసులు అతని వద్ద నుంచి మొత్తం రూ.1.65 లక్షల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఆమనగల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని విట్టాయిపల్లి గ్రామ శివారులో, పెంట తండా గేట్ సమీపంలోని హనుమాన్ దేవాలయంలో పూజారిగా పనిచేస్తున్న సభావత్ లక్ష్మణ స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.ఫిర్యాదు ప్రకారం.. సెప్టెంబర్ 29న రాత్రి 7:30 గంటలకు పూజారి దేవాలయంలో విధులు ముగించుకుని ఇంటికి వెళ్లారు. సెప్టెంబర్ 30న ఉదయం 6 గంటలకు తిరిగి దేవాలయానికి వచ్చి చూడగా గుర్తుతెలియని వ్యక్తులు ఆలయ తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించినట్లు గుర్తించారు. హనుమంతుడి విగ్రహానికి సంబంధించిన బంగారు పూత వస్తువు, రాగి చెంబు, రాగి సరువు, ఇత్తడి గంటను దొంగలు అపహరించారు.అదే సమయంలో పక్కనే ఉన్న పెద్దమ్మ దేవాలయం తాళాలు కూడా పగులగొట్టి రెండు రాగి బిందెలు, ఒక గంటను చోరీ చేశారు. దీంతో బాధితుడు ఆమనగల్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**సాంకేతిక ఆధారాలతో నిందితుడి గుర్తింపు**

కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు అక్టోబర్ 1న క్లూస్ టీమ్, ఫింగర్‌ప్రింట్ విభాగం సహకారంతో సంఘటనా స్థలంలో లభించిన ఆధారాలను పరిశీలించారు. సాంకేతిక ఆధారాల ఆధారంగా నిందితుడిని గుర్తించి ఈశ్వర్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో విట్టాయిపల్లి గ్రామ శివారులోని హనుమాన్ దేవాలయం, పెద్దమ్మ దేవాలయంలో తాళాలు పగులగొట్టి వస్తువులను చోరీ చేసినట్లు నిందితుడు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు.అలాగే పెదకొత్తపల్లి, పానగల్లు, గంటరావుపల్లి, కందుకూరు గ్రామాల్లోని దేవాలయాల్లో కూడా వెండి, ఇత్తడి వస్తువులను చోరీ చేసినట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలకు సంబంధించి గతంలో పెదకొత్తపల్లి, పానగల్లు, కందుకూరు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదైనట్లు వెల్లడించారు.

**రూ.1.65 లక్షల విలువైన సొత్తు స్వాధీనం**

ఆమనగల్లు పోలీస్ స్టేషన్ కేసుకు సంబంధించి వెండి మీసాలు, వెండి నోరు,



వెండి కండ్లు, రెండు ఇత్తడి దీపాలు, ఆరు ఇత్తడి గంటలు, రెండు ఇత్తడి మంగళ హారతులు, ఒక ఇత్తడి శఠగోపం, ఒక మోటార్ సైకిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.కడ్తాల్ పోలీస్ స్టేషన్ పరిధికి సంబంధించిన కేసులో ఒక బంగారు పూత వస్తువు, ఒక రాగి చెంబు, ఒక రాగి సరువు, ఒక ఇత్తడి గంట, రెండు రాగి బిందెలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మొత్తం ఆస్తి విలువ సుమారు రూ.1,65,000గా పోలీసులు తెలిపారు.

**నిందితుడి వివరాలు**

అరెస్ట్ అయిన నిందితుడిని పెద్దముక్కల ఈశ్వర్, తండ్రి కృష్ణయ్య, వయస్సు 38 సంవత్సరాలు, వృత్తి కూలీ, గంటరావుపల్లి గ్రామం, పెద్దకొత్తపల్లి మండలం, నాగర్‌కర్నూల్ జిల్లాగా పోలీసులు గుర్తించారు. నిందితుడిని అరెస్ట్ చేసి తదుపరి న్యాయపరమైన చర్యల నిమిత్తం రిమాండ్‌కు తరలించారు.

**ఉన్నతాధికారుల పర్యవేక్షణలో కేసు ఛేదన**

ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ పర్యవేక్షణలో, మహేశ్వరం డీసీపీ శ్రీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్ పర్యవేక్షణలో, ఏసీపీ శ్రీ ఎస్. జానకి రెడ్డి మార్గదర్శకత్వంలో ఆమనగల్లు పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కేసును ఛేదించారు.ఈ కేసు దర్యాప్తులో ఏఎస్ఐ రామ్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రాజేందర్, పోలీస్ కానిస్టేబుళ్లు శివకుమార్, మల్లయ్య తదితర సిబ్బంది పాల్గొన్నారు.కేసు ఛేదనలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు. వారికి తగిన రివార్డులు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# కార్మిక--కర్షక పోరాటాల స్ఫూర్తితో రైతు మహాసభలను విజయవంతం చేయాలి

-మిర్యాలగూడలో కార్మికులతో సమావేశంలో
ఏఐకేఎస్ కేంద్ర కమిటీ సభ్యులు జూలకంటి




మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 2:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ: వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల పురిటిగడ్డ నల్లగొండ జిల్లాలో నవంబర్ 15 నుంచి 18వ తేదీ వరకు జరగనున్న అఖిల భారత 36వ రైతు మహాసభలను విజయవంతం చేయడానికి కార్మికులు, కర్షకులు, ప్రజలు సమష్టిగా కృషి చేయాలని ఏఐకేఎస్ కేంద్ర కమిటీ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. మహాసభల విజయవంతం కోసం మిర్యాలగూడలో కార్మికులతో నిర్వహించిన సమావేశంలో జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం దేశ రైతాంగ ఉద్యమ చరిత్రలో ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ఉందన్నారు. నల్లగొండ గడ్డ అనేక రైతాంగ పోరాటాలకు స్ఫూర్తినిచ్చిందని, అదే పోరాట స్ఫూర్తితో ప్రస్తుత రైతాంగ సమస్యలపై ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశంలో రైతులు, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించడంతో పాటు, రైతాంగ ఉద్యమ భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయాలు తీసుకునేందుకు అఖిల భారత రైతు మహాసభలు వేదికగా నిలుస్తాయని తెలిపారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం కార్మిక--కర్షక ఐక్యతను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల సమస్యలు కేవలం రైతులకే పరిమితమైనవి కాదని, వ్యవసాయంపై ఆధారపడిన కోట్లాది మంది ప్రజల జీవనంతో ముడిపడి ఉన్నాయని పేర్కొన్నారు. రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, ప్రజాసంఘాలు ఐక్యంగా ముందుకు సాగితేనే ప్రజా సమస్యల పరిష్కారానికి బలమైన ఉద్యమాలను నిర్మించగలమన్నారు. నల్లగొండలో జరుగుతున్న ఈ జాతీయ మహాసభలకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి రైతు నాయకులు, ప్రతినిధులు హాజరుకానున్న నేపథ్యంలో మహాసభల విజయవంతానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని జూలకంటి రంగారెడ్డి కోరారు. మహాసభల ప్రచారాన్ని గ్రామగ్రామాన, కార్మిక ప్రాంతాల్లో విస్తృతంగా నిర్వహించాలని, కార్మికులు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మహాసభల విజయవంతం కోసం విరాళాలు, ప్రచారం, ఇతర కార్యక్రమాల్లో కార్మికులు మరియు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రవి నాయక్, రైల్వే హమాలి యూనియన్ నాయకులు నంద్యాల వేణుధర్ రెడ్డి, బధ్యానాయక్ ధనావత్ భాగ్య నాయక్, బాణావతి రెడ్య నాయక్,అజమీరా హుష్యా, బాలు,తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో ఘనంగా మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ

**-తెలంగాణ రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్,**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 02)



జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకుని కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీజీ విగ్రహాన్ని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ కలిసి ఘనంగా ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో సుమారు రూ.10 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన గాంధీజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశ స్వాతంత్ర్య సాధన కోసం చేసిన పోరాటాన్ని, ఆయన అనుసరించిన సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహ సిద్ధాంతాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలు నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గంలో ప్రతి ఒక్కరూ పయనిస్తూ సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సామాజిక బాధ్యతలను పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ పోషించిన పాత్రను, ప్రజలను ఏకం చేసి అహింసా మార్గంలో ఉద్యమాన్ని నడిపించిన తీరును ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేసుకున్నారు. గాంధీజీ బోధించిన విలువలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి బాలాజీ సింగ్, కల్వకుర్తి మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల, ఆనంద్ కుమార్, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర నాయకులు జూలూరి రమేష్ బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ--వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, నంబూ ఇస్తారీ, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం తోటే ప్రజలకు మెరుగైన ప్రయాణం రైల్వే ఫ్లైఓవర్‌కు స్థలం పరిశీలించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు







తెలంగాణ పత్రిక /ఓదెల (అక్టోబర్ 02 )

పోత్కపల్లి రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేయడం వల్ల ప్రయాణికుల ఇబ్బందులను తొలగించి ప్రయాణికు లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు ఈ సందర్భంగా ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో శుక్రవారం పర్యటించి రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించడం కోసం గ్రామస్తులు నాయకులతో చర్చించారు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నుండి మార్కెటు స్థలం ఆనుకొని గుంపుల రోడ్డు వరకు లింకు ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మిస్తే బాగుంటుందని గ్రామస్తుల అభిప్రాయం మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు ఈ విషయంపై పలువురు అధికారులతో మాట్లాడి జమ్మికుంట రైల్వే ఫ్లైఓవర్ నిర్మాణం ఎలా జరిగిందో దాని ప్రకారం సుల్తానాబాద్ జమ్మికుంట ఓదెల కాల్వ శ్రీరాంపూర్ రూప్ నారాయణపేట గుంపుల గ్రామాలకు వెళ్లేందుకు సౌకర్యంగా లింకు రోడ్డు కలుపుకొని ఫ్లై ఓవర్ నిర్మాణం చేయాలని ఆదేశించారు అదేవిధంగా పోత్కపల్లి గ్రామం నుండి రూపు నారాయణపేట మరియు కాల్వ శ్రీరాంపూర్ లకు నూతనంగా నిర్మిస్తున్న రహదారులను పరిశీలించారు రూపు నారాయణపేట వెళ్లే రహదారిలో బావులు ప్రమాదకరంగా ఉన్నాయని రైతులతో చర్చించి వారికి ప్రత్యన్య మార్గాన్ని తప్పకుండా సమకూర్చామని హామీ ఇచ్చారు అదేవిధంగా ఓదెల మల్లికార్జున స్వామి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైల్వే క్రాసింగ్ వద్ద ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఫ్లైఓవర్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని పరిశీలించడం జరిగిందని ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించిన అంశాలపై అధికారులకు తెలియజేశామని రైల్వే బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే రైల్వే క్రాసింగ్ వద్ద ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. పోత్కపల్లి ప్రాంత అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే విజయరమణారావు తెలిపారు. ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేసేందుకు అధికారులతో సమన్వయం చేస్తామని పేర్కొన్నారు. స్థల పరిశీలన సందర్భంగా అధికారులు, స్థానిక తహసిల్దార్ బి వనజా నాయక్ మండల పార్టీ నాయకులు. ప్రేమ్ సాగర్ రెడ్డి సర్పంచులు అంబాల సారమ్మ కొమురయ్య సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల మున్సిపల్ పరిధిలో ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

**-పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత ప్లాస్టిక్ రహిత పట్టణంగా జగిత్యాల**

**-ఉత్తమ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి**

**-మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణిశ్రీనివాస్**

జగిత్యాల, అక్టోబర్ 2 (తెలంగాణ పత్రిక):



జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను గురువారం జగిత్యాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పురాణిపేట మంచినీళ్ల బావి గాంధీనగర్ ప్రాంతాల్లో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహాలకు మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గాజంగి నందయ్య మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ అహింస సత్యం శాంతి మార్గాల్లో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించిన మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సహకారంతో పట్టణంలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరుస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా సుందరంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. పారిశుధ్యం కేవలం మున్సిపాలిటీ బాధ్యత మాత్రమే కాదని ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచగలమని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలుగుతున్న నష్టాలను గుర్తించి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జగిత్యాలను పరిశుభ్రమైన ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ మున్సిపాలిటీకి సహకరించాలని కోరారు. డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య మాట్లాడుతూ మహాత్మాగాంధీ అనుసరించిన అహింసా మార్గం ప్రపంచానికే ఆదర్శమని అన్నారు. ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరిస్తూ తడి పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు అందించాలని రోడ్లపై చెత్త వేయకుండ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జగిత్యాల పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని రాబోయే రోజుల్లో పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్, కో-ఆప్షన్ సభ్యుడు గట్టు సతీష్, కౌన్సిలర్లు ఆవారి పవిత్ర, శివకేశారి బాబు, బడుగు పద్మ రాజేందర్, అల్లాల సరిత పంబాల సుజాత రాము, బొల్లారపు స్వప్నగిరిధర్, గాజుల లావణ్య మహేష్, దయాల చంద్రకళశంకర్, దుమాల రాజ్ కుమార్, అయూబ్ ఖాన్, చీటి లక్ష్మీనారాయణ, ఖాజా కమలుద్దీన్, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బండ శంకర్, మాజీ కౌన్సిలర్లు నాయకులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మా గాంధీ జయంతి



ఎలిగేడు, అక్టోబర్02, (తెలంగాణ పత్రిక):-

మండల వ్యాప్తంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పలు గ్రామపంచాయతీలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు, గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అందులో భాగంగా ముప్పిరితోట గ్రామంలో సర్పంచ్ శైలజా రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శైలజా రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ దేశానికి అందించిన సేవలు స్వతంత్ర సాధన కోసం చేసిన పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకమని ప్రజాసేవకు ప్రాధాన్యతనిస్తూ సమాజంలో ఐక్యత పెంపొందిస్తూ ముందుకు సాగడమే గాంధీజీకి మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ కార్యదర్శి శిరీష మాట్లాడుతూ అహింస సత్యం అనే ఆయుధాలతో దేశానికి స్వాతంత్ర తెచ్చిపెట్టిన మహనీయుడు గాంధీజీ అని ఆయన ఆశయాల సాధనలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, కార్యదర్శి శిరీష, ఫీల్డ్ అసిస్టెంట్ సంపత్, గ్రామ కారోబార్ రమేష్, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మద్యం మత్తుతో చెట్టుకు ఉరివేసుకొని వ్యక్తి మృతి

వెంకటాపురం. (నూగురు) అక్టోబర్ 02 తెలంగాణ పత్రిక :

వెంకటాపురం మండలం, సుడుబాక గ్రామం, తోగుబోరు ప్రాంతానికి చెందిన కుంజ సంగీత ఔ/శీ ధర్మయ్య, 35 సం., జా-కోయ, వ్యవసాయం ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం, ఆమె మూడవ అన్నయ్య అయిన మృతుడు: సోడి సోమయ్య జా/శీ లేటు రాజు, 42 సం., గ్రామం.తోగుబోరు, సుడుబాక గ్రామం అను అతను గత కొంతకాలంగా మద్యానికి బానిసై, కూలీ పనులు చేసుకొని వచ్చిన డబ్బులను మద్యం సేవించడానికి ఖర్చు చేస్తూ కుటుంబ సభ్యులతో తరచుగా గొడవ పడేవాడని తెలిపింది. తేది 01-10-2026 రాత్రి సుమారు 08:00 గంటల సమయంలో మద్యం సేవించి ఇంటికి వచ్చిన సోమయ్య, మరింత మద్యం తాగడానికి డబ్బులు కావాలని తన భార్యతో గొడవపడి, మద్యం మత్తులో ఇంటి నుండి బయటకు వెళ్లిపోయాడని, అనంతరం ఇంటికి తిరిగి రాలేదని తెలిపింది. తేది 02-10-2026 ఉదయం సుమారు 08:00 గంటలకు ఇంటి వెనుకకు వెళ్లి చూడగా, అక్కడ ఉన్న చింత చెట్టు కొమ్మకు తాడుతో ఉరి వేసుకుని మృతిచెంది వేలాడుతూ కనిపించాడని, గతంలో కూడా మద్యం మత్తులో ఉరి వేసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు ఫిర్యాదులో పేర్కొంది. విషయం తెలుసుకున్న వెంకటాపురం. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని, సంఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించడం జరిగింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు వెంకటాపురం ఎస్ఐ. కే తిరుపతిరావు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనైనది.

మద్యం మత్తుతో చెట్టుకు ఉరివేసుకొని వ్యక్తి మృతి

వెంకటాపురం. (నూగురు) అక్టోబర్ 02 తెలంగాణ పత్రిక :



వెంకటాపురం మండలం, సుడుబాక గ్రామం, తోగుబోరు ప్రాంతానికి చెందిన కుంజ సంగీత ఔ/శీ ధర్మయ్య, 35 సం., జా-కోయ, వ్యవసాయం ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం, ఆమె మూడవ అన్నయ్య అయిన మృతుడు: సోడి సోమయ్య జా/శీ లేటు రాజు, 42 సం., గ్రామం.తోగుబోరు, సుడుబాక గ్రామం అను అతను గత కొంతకాలంగా మద్యానికి బానిసై, కూలీ పనులు చేసుకొని వచ్చిన డబ్బులను మద్యం సేవించడానికి ఖర్చు చేస్తూ కుటుంబ సభ్యులతో తరచుగా గొడవ పడేవాడని తెలిపింది. తేది 01-10-2026 రాత్రి సుమారు 08:00 గంటల సమయంలో మద్యం సేవించి ఇంటికి వచ్చిన సోమయ్య, మరింత మద్యం తాగడానికి డబ్బులు కావాలని తన భార్యతో గొడవపడి, మద్యం మత్తులో ఇంటి నుండి బయటకు వెళ్లిపోయాడని, అనంతరం ఇంటికి తిరిగి రాలేదని తెలిపింది. తేది 02-10-2026 ఉదయం సుమారు 08:00 గంటలకు ఇంటి వెనుకకు వెళ్లి చూడగా, అక్కడ ఉన్న చింత చెట్టు కొమ్మకు తాడుతో ఉరి వేసుకుని మృతిచెంది వేలాడుతూ కనిపించాడని, గతంలో కూడా మద్యం మత్తులో ఉరి వేసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు ఫిర్యాదులో పేర్కొంది. విషయం తెలుసుకున్న వెంకటాపురం. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని, సంఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించడం జరిగింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు వెంకటాపురం ఎస్ఐ. కే తిరుపతిరావు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనైనది.